01 page 14_01 page 14.qxd 13-03-2026 PM 11:14 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
14 మార్చి 2026 శనివారం పేజీలు 4

అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ 3.0 రైతులకు వరం

- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి
- జిల్లా జాయింట్ కలెక్టర్ బత్తుల కార్తీక్

గడివేముల, మార్చి 13, ప్రభావతార్త:

అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ 3.0 రైతులకు వరమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రమైన గడివేములలోని ఏఆర్ ఫంక్షన్ హాల్‌లో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 3.0 చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా టీడీపీ ఇన్‌చార్జి గౌరు చరితారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సిక్స్ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తూ ముందుకెళ్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ఎన్‌డీఏ



ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రైతులకు అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రూ.20 వేలు నగదును మొదటి, రెండో విడతలో రూ.14 వేలు రైతుల ఖాతాల్లో జమ కాగా, మిగిలిన మూడో విడత నగదు రూ.6 వేలను పంపిణీలో భాగంగా మండలవ్యాప్తంగా 6469 మంది లబ్ధిదారులకు రూ.3.81 కోట్లు ఖాతాల్లో జమ చేసిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లు అధ్వానంగా ఉండేవని, గుంతు పూడ్చిన దాఖలాలు లేవని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో ఎక్కడ చూసినా రోడ్లు ఎంత అభివృద్ధి చెందుతున్నాయో ప్రతిఒక్కరూ గమనించాలన్నారు. గడివేములకు జీవనాడి అయిన అలగనూరు రిజర్వాయర్ మరమ్మతు పనులకు ఈ బడ్జెట్‌లోనే సీఎం చంద్రబాబునాయుడు, ఇరిగేషనన మంత్రి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే కేసీ కెనాల్ ఆయకట్ట నుంచి మార్చి 25వ తేదీ వరకు నీటి విడుదలను రైతుల అవసరాల నిమిత్తం ఇరిగేషన్ మంత్రి, కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకెళ్లి నీటిని విడుదల చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలో జరగబోయే స్థానిక...

• వివరాలు 2లో

పుట్టింటి ఆడపడుచుకు..

చీర సారతో.. పాదయాత్ర...!

- భ్రమరాంబికా దేవి ఆశీస్సుల కోసం కన్నాడికుల పాదయాత్ర
- అడవి మార్గంలో ఇసుక వేస్తే రాలనంత భక్త జనం.
- మొక్కులు తీర్చుకునే వివిధ రకాలలో పాదయాత్ర.
- ఉగాది బ్రహ్మోత్సవాలకు భారీ సంఖ్యలో చేరుకుంటున్న కన్నడికులు.

శ్రీశైలం పుణ్యక్షేత్రంలో జరగబోయే ఉగాది బ్రహ్మోత్సవ వేడుకలకు భ్రమరాంబిక దేవి మల్లికార్జున స్వామి ఆశీస్సుల కోసం కన్నడ భక్తులు సుదూర ప్రాంతాల నుండి పాదయాత్రగా తండోప.. తండాలుగా తరలి వెళుతున్నారు ఈ నేపథ్యంలోనే నల్లమల్ల అడవిలో మల్లయ్య పాదయాత్రను కొనసాగిస్తున్నారు. కన్నడ భక్తులు ఇసుకేస్తే రాలనంత జనంగా భక్తాదులు తరలుతున్నారు. నెల రోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల నుండి లక్షల సంఖ్యలో జనాలు శ్రీశైలానికి భక్తి రూపంలో తరలి వెళ్తున్నారు భ్రమరాంబికా దేవి ఆశీస్సుల కోసం పుట్టింటి పట్టుచీరతో ఆడపిల్లకు పసుపు కుంకుమ గాజులు తో పాటు నైవేద్యం ముడుపులు చెల్లించేందుకు రథాలతో పాదయాత్రగా వెళుతున్నారు.

• వివరాలు 2లో

ఒత్తిడిని అధిగమిస్తే.. విజయం మనదే..!

- పరీక్షల సమయంలో నిద్ర.. సమతుల ఆహారం అవసరం..
- పది పరీక్షల్లో భయం వీడి విజయం వైపు పయనించాలి..
- సోమవారం నుండి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు..

అనేక మంది పిల్లలు పరీక్షలు దగ్గర పడుతున్న కొద్ది ఒత్తిడికి గురవుతుంటారు.. ఇలా ఒత్తిడి కొనసాగితే కష్టపడి చదివింది కూడా గుర్తుకు రాదు. పరీక్షలు సరిగ్గా రాయలేక పోతామనే భావన వారిని మరింత భయపెడుతుంది.. ఇది విద్యార్థి స్వయంగా సృష్టించుకునే ఒత్తిడి.. పాఠ్యాంశాల క్లిష్టత.. జ్ఞాపకశక్తి తగ్గడం వంటి సమస్యలు ఒత్తిడిని పెంచుతాయి.. పరీక్షలు అనగానే చాలామంది విద్యార్థులు భయంతో మెదడు మొద్దుబారి పోతుంది.. ఈ పరిస్థితుల్లోవిద్యార్థులు చదవలేరని సైకాలజిస్టులు, విద్యారంగ నిపుణులు పేర్కొంటున్నారు.. ఈ నేపథ్యంలో రాబోయే పదవ తరగతి పరీక్షల సందర్భంగా తల్లిదండ్రులు.. విద్యార్థులు పాటించాల్సిన వాటి గురించి పెద్దలు పలు సూచనలు ఇస్తున్నారు.. ఇతరులతో పోల్చుకోకుండా ఉండాలని, చదువుకునేటప్పుడు ఇతరులతో ఎప్పడే గానీ పోల్చుకోకూడదు.. ఇలా పోల్చుకోవడం వల్ల ఆత్మన్యూనతా భావం వస్తుందని తెలుపుతున్నారు.. దాంతో అసూయ, ఈర్ష్య కూడా వచ్చే అవకాశం ఉంది.. వ్యక్తులతో కాకుండా గతంలో చదివిన విధానాన్ని..ఇప్పడు చదువుతున్న విధానాన్ని పోల్చుకోవాలి.. సామర్థ్యం ఎప్పడు కూడా తక్కువగా అంచనా వేసుకోకూడదు.. ముఖ్యంగా ఎవరి కోసమో చదవరాదు.. ఉజ్వల భవిష్యత్తు కోసం చదువుతున్నారు.. దీనిని దృష్టిలో పెట్టుకునిముందుకు సాగడానికి ప్రయత్నించాలి.. అప్పడే విజయం సాధించగలుగుతారు..అని సలహాలు ఇస్తున్నారు..

కోసిగి, మార్చి 13, ప్రభాతవార్త :

స్పష్టమైన లక్ష్యం అవసరం:
రాబోయే పరీక్షల్లో ఎన్నిమార్కులు సాధించాలనుకుంటున్నారో.. ముందుగానే నిర్ణయించుకోవాలి.. లక్ష్యం మీలో నూతన ఉత్సాహాన్ని నింపుతుంది.. స్పష్టమైన లక్ష్యం..ప్రణాళికతో ముందుకు దూసుకుపోవాలి.. అప్పుడే అనుకున్న గమ్యానికి సునాయసంగా చేరుకుంటారు.. మంచి నిద్ర.. సమతులఆహారం.. ఆకు కూరలు.. పండ్ల రసాలు తీసుకోవడం ద్వారా శక్తి వస్తుంది.. అనుకున్న పని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలంటే దాన్ని కాగితంపైరాసుకుని అధ్యయనం చేయాలి.. రోజూ దానిని పరించాలి. అదే కర్తవ్యాన్ని గుర్తు చేసి లక్ష్య సాధన దిశగా ప్రేరేపిస్తుంది..

నేర్చుకుంటే అన్ని నులువే:
పరీక్షలు దగ్గర పడుతుంటే చదవని పాఠ్యాంశాలు భయపెడుతుంటాయి.. చదువుకుండా వాయిదా వేస్తే సమయం దగ్గర పడుతున్న కొద్ది భయం ఎక్కువవుతుంది.. కాబట్టి ఇప్పుడే మొదలు పెట్టండి..

• వివరాలు 2లో

రైతు సంక్షేమమే..

ప్రభుత్వ ధ్యేయం..!

ఆదోని మార్చి 13 ప్రభాతవార్త :

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద మూడవ విడత నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది అన్నారు.ఈ సందర్భంగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సాగు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి, అటవీ భూమి సాగుదారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోంది అని తెలిపారు. ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ14,000, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా రూ6,000 కలిపి ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ20,000 ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు మూడవ విడత కింద 46,85,838 మంది రైతు కుటుంబాలకు రూ2,675.97 కోట్ల నిధులు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు విడుదలైన నిధులను పరిశీలిస్తే ఆగస్టు 2న మొదటి విడతగా రూ3,174.43 కోట్లు నవంబర్ 19న రెండో విడతగా రూ3,135.01 కోట్లు ఇలా రెండు విడతల్లో కలిపి రూ6,309.44 కోట్లు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఈ పథకం ద్వారా సుమారు 46,80,000 మంది రైతులు లబ్ధి పొందుతుండగా, మొత్తం రూ2,008 కోట్ల బడ్జెట్ కేటాయించబడిందని పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో మొత్తం 2,72,757 మంది రైతులు లబ్ధి పొందుతుండగా, వారికి రూ154.94 కోట్ల నిధులు అందుతున్నాయని తెలిపారు. అలాగే ఆదోని నియోజకవర్గం పరిధిలో 1,872 మంది రైతులు లబ్ధి పొందుతుండగా, వారికి రూ10.38 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగింది అని వెల్లడించారు. రైతు దేశానికి వెన్నెముక అని చెప్పడమే కాదు, రైతు చేతిలో నేరుగా డబ్బు చేరే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. రైతు బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, రాష్ట్ర అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలిపారు. చివరగా జిల్లాలోని అన్ని రైతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, "అన్నదాత సంతోషమే రాష్ట్ర సమృద్ధికి పునాది" అని పేర్కొన్నారు.

ఏపీ పారిశ్రామిక విధానాలను పక్క రాష్ట్రాల ప్రజా ప్రతినిధుల హర్షం

: పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్
కర్నూలు హాస్పిటల్ మార్చి13
ప్రభాతవార్త :

ఏపీలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పారిశ్రామిక విధానాలను పక్క రాష్ట్రాల ప్రజాప్రతినిధులు సైతం మెచ్చుకుంటున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో ఓ కార్యక్రమంలో కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ ప్రజా ప్రతినిధులతో కలిసి తాను కూడా పాల్గొన్నట్లు టీజీ భరత్ చెప్పారు. అయితే ఆ సందర్భంగా ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను

వివరించినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టాలన్నా, ఏ రంగంలో పెట్టుబడులు పెట్టాలన్నా సింగిల్ విండో ద్వారా వెంటనే అనుమతులు మంజూరు చేస్తామని వివరించినట్లు చెప్పారు. ఇదే విషయాన్ని అక్కడ ఉన్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఎం.ఎల్.సి డి.ఎస్ అరుణ్ కర్ణాటకలో విధాన పరిషత్‌లో ప్రస్తావించారని టీజీ భరత్ చెప్పారు. అయితే కర్ణాటకలో పారిశ్రామికవేత్తలకు అనుకూల పరిస్థితులు లేవని ఆ రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధులే స్వయంగా చెబుతున్నారన్నారు. విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీలో పారిశ్రామికవేత్తలకు పూర్తి అనుకూలమైన వాతావరణం కల్పించామన్నారు. ఏపీలో అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టీజీ భరత్ పేర్కొన్నారు.

రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారు : ఎమ్మెల్యే

: మల్లేపల్లిలో అన్నదాత సుఖీభవ పి యం కిసాన్ కార్యక్రమం
వెల్దుర్తి, మార్చి 13,ప్రభాతవార్త

రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండలం మల్లేపల్లి గ్రామంలో జిల్లా టిడిపి నాయకులు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా అధ్యక్షతన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే

శ్యాంబాబు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ముఖ్యమంత్రి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారన్నారు ముఖ్యంగా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తూ సబ్సిడీపై ఎరువులు, విత్తనాలను వారి గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాల్లో అందించడం జరుగుతుందన్నారు. అనంతరం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 3వ విడతకు సంబంధించిన చెక్కును ఎమ్మెల్యే శ్యాంబాబు, జిల్లా వ్యవసాయ అధికారి పిఎల్ వరలక్ష్మి, జిల్లా మండల టిడిపి నాయకులు తో కలిసి విడుదల చేశారు. వెల్దుర్తి మండలమునకు రూ.10679 రైతులకు రూ.6.30 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లలోకి నేడు కూటమి ప్రభుత్వం జమ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పిఎల్ వరలక్ష్మి, జిల్లా టిడిపి నాయకులు సుబ్బరాయుడు, మాజీ ఎంపీపీ ఎల్ఈ జ్ఞానేశ్వర్ గౌడ్, వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్ రెడ్డి, రమణారెడ్డి, రామకృష్ణ ఆచారి, నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు పాల్గొన్నారు

చలానాలు వేసినా..

మారని తత్వం..!

తూకాలు సరిలేని కాటాలతో ..వ్యాపారం

కర్నూలు అర్బన్ 13 ప్రభాతవార్త

కర్నూలు మార్కెట్ యార్డ్‌లో అధికారులు నిర్వహించిన తనిఖీలలో పలు అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. తనిఖీల సందర్భంగా శ్రీ కృష్ణవేణి ట్రేడర్స్ షాప్ నంబర్ 28ఏ కమిషన్ ఏజెంట్ వద్ద శీలు లేని కాటాలతో తూకాలు వేస్తున్నట్లు గుర్తించారు. గతంలో కూడా ఇదే కారణంగా లీగల్ మెట్రాలజీ శాఖ వారు రూ. 70,000 జరిమానా విధించినప్పటికీ, మళ్లీ అదే విధంగా వ్యాపారం నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో మార్కెట్ యార్డ్ కార్యదర్శి మరియు పర్యవేక్షణ సిబ్బంది ఆ దుకాణంలో ఉన్న శీలు లేని కాటాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే సంబంధిత కమిషన్ ఏజెంట్‌పై చర్యలు

తీసుకునేందుకు వారి లైసెన్సును రద్దు చేయాలనే ఉద్దేశంతో నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా మార్కెట్ యార్డ్‌లో ఇద్దరు హమాలీలు రైతుల పంట ఉత్పత్తులను శాంపుల్ పేరుతో తీసుకుంటున్న సమయంలో అధికారులు వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి దాదాపు 25 కిలోల వాము స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. రైతుల అనుమతి లేకుండా ఈ విధంగా పంటను తీసుకెళ్లడం ఎంతవరకు సమంజసం అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ ఇద్దరు హమాలీలపై కూడా చర్యలు తీసుకుంటూ వారి లైసెన్స్‌లను రద్దు చేయాలని అధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. మార్కెట్ యార్డ్‌లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

గ్యాస్ కొరతపై.. అపోహలు వద్దు

: జిల్లాలో ఎల్‌పీజీ కొరత లేదని స్పష్టం
: కమర్షియల్ సంస్థల్లో డొమెస్టిక్ సిలిండర్ల వినియోగంపై తనిఖీలు

కర్నూలు, మార్చి 13, ప్రభాతవార్త :

గృహ అవసరాల (డొమెస్టిక్) గ్యాస్ వినియోగదారులు గ్యాస్ కొరతపై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. జిల్లాలో గ్యాస్ సరఫరా సాధారణంగానే కొనసాగుతోందని, సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని చెప్పారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్యాస్ ప్లాంట్లలో సాధారణంగా మూడు నుండి ఆరు రోజుల వరకు సరిపడా నిల్వ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటుందని తెలిపారు. భారత ప్రభుత్వం వాణిజ్య సంస్థలకు సంబంధించిన కొన్ని నిబంధనలు, రేషనింగ్ విధానాలు అమలు చేస్తున్నందున గృహ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. ఆసుపత్రులు, హాస్టళ్లు, జైళ్ల వంటి అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరా నిరంతరంగా కొనసాగాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందన్నారు. అనవసరంగా భయపడి సిలిండర్లను నిల్వ చేసుకోవడం వల్ల

కృత్రిమ కొరత ఏర్పడే ప్రమాదం ఉందని, అందువల్ల అలాంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆహార పదార్థాల నాణ్యతపై ఫుడ్ సేఫ్టీ విభాగం, సివిల్ సప్లైస్ శాఖలు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. చిన్న ప్యాకెట్లలో అమ్మే వస్తువులతో పాటు హోటళ్లలో లూజ్‌గా విక్రయించే ఆహార పదార్థాలపై కూడా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. బిర్యానీ, ఇడ్లీ వంటి వంటకాల్లో ఉపయోగించే పదార్థాల నాణ్యతను కూడా పరిశీలించాలని ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. గత వారం రోజులుగా కొన్ని కమర్షియల్ సంస్థల్లో గృహ అవసరాలకు ఉపయోగించే ఎల్‌పీజీ సిలిండర్లను వినియోగిస్తున్నట్లు గుర్తించామని, దీనిపై చర్యలు తీసుకుని దాదాపు 300 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, ఆర్టీవో భరత్ చవాన్, డీఎస్ఓ రఘుబీర్, ఏపీఎన్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, ఏపీఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఈఈ భాస్కర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాముడు, కర్నూలు మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిలో రామకృష్ణ కానిస్టేబుల్ దౌర్జన్యం..!

ఆదోని క్రైమ్ మార్చ్ 13, ప్రభాతవార్త :

ఆదోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గార్డినియా విల్లాలో కూడా అప్రూవల్ ప్లాట్ లలో దౌర్జన్యం కానిస్టేబుల్ రామకృష్ణ బూతుల పురాణంతో వెంచర్ ఓనర్లను అక్కడున్నటువంటి వర్కర్స్ ను తిడుతూ ఇక్కడ నా ప్లాట్ ఉంది నెల రోజుల నుండి వెంచర్ ఓనర్లను వేధిస్తున్నట్టు కురువ రఘు వాపోయాడు కాంపౌండ్ వాల్ను సైతం పడగొట్టి వాల్ కు సంబంధించిన పలకలను ఎత్తుకెళ్లి తన ఇంటి కి వేసుకున్నాడని తెలిపాడు కానిస్టేబుల్ కాబట్టి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు స్పందించలేదు శుక్రవారం రోజు దౌర్జన్యం చేసిన వీడియో సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతూ ఉండడం తో ఆదోని త్రీటౌన్ సిఐ ఫిర్యాదు చేసాము సంఘటన స్థలాన్ని పరిశీలిస్తూ కానిస్టేబుల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని సిఐ రామలింగమయ్య తెలిపారు.

సాకిబండ గ్రామంలో

ఆరు గడ్డివాములు దగ్ధం..!

- రూ.3 లక్షలు నష్టం

హాలహర్వి, మార్చి 13, ప్రభాతవార్త:

మండల పరిధిలోని సాకిబండ గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం ఆరు గడ్డివాములు కాలిపోయాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... సాకిబండ గ్రామానికి చెందిన నరసప్ప, పెద్దకుమారప్ప, చిన్నకుమారప్పలు పశువుల మేత కోసం గడ్డివాములు ఊరి శివారులో వేసుకున్నారు. ఆకస్మికంగా మధ్యాహ్నం గడ్డివాములపై మంటలు చెలరేగాయి. అక్కడ ఉన్న వారు మంటలు వ్యాప్తి చెందాయని కేకలు వేశారు. స్థానికులు మంటలను ఆర్పి డానికి ప్రయత్నించారు. అయినా మంటలు అదుపు కాలేదు. ఆలూరు ఫైరింజన్ సిబ్బందికి ఫోన్ చేశారు. ఫైరింజన్ వచ్చే సరికి గడ్డివాములు కాలిపోయాయి. దీంతో బాధితా రైతులు కన్నీరుమున్నీరుగా విలపించారు. రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

20 నుంచి రాష్ట్ర స్థాయి వృషభరాజముల బల ప్రదర్శన పోటీలు

కోడుమూరు,మార్చి 13, ప్రభాతవార్త : స్థానిక శ్రీ వల్లెలాంబ దేవి జాతరను పురస్క రించుకొని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి స్మారకార్థం ఈ నెల 20వ తేది నుంచి 22వ తేది వరకు రాష్ట్ర స్థాయి వృషభరాజముల బల ప్రదర్శన పోటీలను నిర్వహి స్తున్నట్లు ఆలయ కమిటి అధ్యక్షులు బరుసు రఘు నాథ్‌రెడ్డి తెలి పారు. ఈ పోటీలను రాష్ట్ర వైసీపీ నాయకులు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి,కోడుమూరు మాజీ శాసన సభ్యులు ఎం.మణిగాంధీ, నియోజకవర్గ వైసీపీ ఇంచార్జు ఆదిమూలపు సతీష్‌లు ప్రారంభిస్తు న్నట్లు తెలియ జేశారు. మొదటి రోజున పాలపళ్ల సైజు జరిగే బండలాగు పోటీలల్లో గెలుపొందిన ఎద్దుల జతల కు మొదటి బహుమతిగా పాలవారి భాస్కరరెడ్డి 50వేల రూపాయలను అందించను న్నారు. అదే విధంగా రెండవ స్థానం సాధించిన వృషభరాజము లకు అద్దుగుల కోదండరామిరెడ్డి స్మారకార్థం వారి కుమారులు ఎ.కళ్యాణ్ కుమార్ రెడ్డి, విజయ కుమార్ రెడ్డిలు 40వేల రూపాయలను అందించ నున్నారు. అదే విధంగా మూడవ స్థానం సాధించే వృషభ రాజములకు హర్ష యూత్ సభ్యులు 30వేల రూపాయలు,నాల్గవ స్థానం సాధించిన వాటికి పురోహితుడు అనీల్ శర్మ 20వేల రూపా యలు, ఐదవ స్థానం సాధించిన వాటికి కొత్తపల్లి సుంకిరెడ్డి 15వేల రూపాయలు,ఆరవ స్థానం సాధించిన వాటికి 10వేల రూపాయలు అందించ నున్నారు. మొదటి రోజున సాగే కార్య క్రమాలకు బి.రంగన్న రియల్ ఎస్టేట్ భోజన వసతిని కల్పిస్తు న్నారు. రెండవరోజున న్యూకేటగిరి సేద్యపు వృషభ రాజముల బలప్రదర్శన పోటీలల్లో మొదటి స్థానం నుంచి ఐదవ స్థానాలు సాధించిన వృషరాజముల కు కోడుమూరు వైసీపీ ఇన్‌చార్జు ఆదిమూలపు సతీష్ నగదు 2లక్షల45వేల రూపాయలను అందిం చనున్నారు. ఆరవ స్థానం సాధించిన వృషభ రాజములకు వేముగోడుకు చెందిన జెసిపిఅశోక్ 10వేల రూపాయలను అందిం చనున్నారు. రెండవ రోజున జరిగే కార్యక్రమాలకు స్థానిక వైసీపీ నాయకులు లింగన్న,రాఘవేంద్ర, మాదులు, లింగ మూర్తిలు భోజనవసతులను కల్పిస్తున్నారు. మూడ వ రోజున 22వ తేదిన జరిగే సీనియర్ విభాగపు వృషభ రాజముల బలప్రదర్శన పోటీలల్లో మొదటి స్థానం సాధించిన వృష భరాజములకు కోడుమూరు మాజీ శాసనసభ్యులు ఎం.మణిగాంధీ లక్షరూపాయ లను అందించనున్నారు. రెండవ స్థానం సాధించిన వాటికి వెల్దుర్తి మాజీ జడ్పీటీసీ సభ్యులు దేశాయి సమీర్‌రెడ్డి,పులకుర్తికి చెందిన క్లాస్1 కాంట్రాక్టర్ యు.శ్రీనాథ్‌రెడ్డిలు 80వేల రూపాయలను అంది స్తున్నారు. మూడవస్థానం సాధించిన వాటికి సాయి విజయకుమార్ 60వేల రూపాయలను, నాల్గవ స్థానం సాధించిన వాటికి ఎం.శ్రీనివాసరెడ్డి 40వేల రూపాయలను,ఐదవ స్థానం కోటకొండ మస్తాన్ 20వేల రూపాయలను,ఆరవ స్థానం సాధించిన వాటికి వేముగోడుకు చెందిన జెసిపీ అశోక్ 10వేల రూపాయలను అందించనున్నారు. మూడవ రోజున జరిగే కార్యక్రమాలకు కోడుమూరు రైతు సోదరులు భోజన వసతిని కల్పించనున్నారు. ఈ నెల 19వ తేది రాత్రి దివంగత కోట్లకళావతమ్మ స్మారకార్థం, హర్షయూత్ ఆధ్వర్యంలో ఎస్ఎన్ఆర్ హెచ్‌పి గ్యాస్ సౌజన్యంతో) జూనియర్స్, సీనియర్ విభాగా లల్లో డ్యాన్స్‌బేబి డ్యాన్స్ పోటీలను నిర్వహిస్తు న్నారు మూడు రోజుల పాటు ఇక్కడ జరిగే వృష రాజముల బల ప్రదర్శన పోటీలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సర్వం సిద్ధం చేశామని నిర్వాహకులు బరుసు రఘునాథ్‌రెడ్డి వివరించారు.

మంది రైతుల ఖాతాలో రూ.2.07 కోట్లు జమ

నందికొట్కూరు,మార్చి 13,ప్రభాతవార్త: 46.85 లక్షల రైతు కుటుంబాలకు రూ. 4 వేలు చొప్పున రూ.1874.92కోట్లు (ఏడిఎస్‌బి), పి.ఎం.కిసాన్, అన్నదాత సుఖీభవ ద్వార 41.57 లక్షల కుటుంబాలకు రూ.2 వేలు చొప్పున రూ. 831.51 కోట్లు మొత్తం.2706.43 కోట్లు రైతుల ఖాతాలో జమ అయిందని నందికొట్కూరు మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, ఏడిఏ గిరీష్ తెలిపారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ, పి.ఎం.కిసాన్ లాంచింగ్ ప్రోగ్రాం ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ నందు నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్ర నాథ్‌రెడ్డి, బ్రాహ్మణకొట్కూరు సింగిల్ విండో చైర్మన్ హరిసర్వోత్తమరెడ్డి, నందికొట్కూరు సొసైటి చైర్మన్ ముర్తుజావలి, ఏవో షేక్ షావలి, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

గ్యాస్ ధరల పెంపును విరమించుకోవాలి

నందికొట్కూరు,మార్చి 13,ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం యుద్ధ రాజకీయాల భారాన్ని ప్రజలపై మోపవద్దని వెంటనే గ్యాస్ ధరల భారాన్ని ప్రజలపై మోపవద్దని వెంటనే పెంపుదలను విరమించుకోవాలని సిపిఐ (ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక రెవిన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేసి తహసిల్దార్ బి.శ్రీనువాసులు కు వినతి పత్రం అందజేశారు.అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతు అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ దేశాల యుద్ధం ఉద్రిక్తతల పేరుతో భారత ప్రజలపై గ్యాస్ సిలెండర్ల ధరల భారాన్ని మోపడం అన్యాయమని, ఇప్పటికే గ్యాస్ కొరతల వల్ల చిన్న హోటళ్లు, టీ దుకాణాలు మూతపడుతున్నాయని, దీంతో కార్మికులు ఉపాధి కోల్పతున్నారని, పెట్రోలు, డీజిల్ ధరల పెరుగుదలతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకావాన్ని అంటాయని కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే ధరలను తగ్గించాలని లేని పక్షంలో ప్రజలతో కలిసి ఆంధోలనలు చేపడుతామని ఆయన తెలిపారు. లిబరేషన్ పార్టీ నాయకులు లింగాల శ్రీనువాసులు, వేల్పుల ఏసన్న, నారాయణ, మహబూబ్‌బాష, మణికుమారి, రసూల్ పాల్గొన్నారు.

ఘనంగా మొల్ల కవయిత్రి జయంతి వేడుకలు



నందికొట్కూరు,మార్చి 13,ప్రభాతవార్త: 16వ శతాబ్దపు ప్రసిద్ధి తొలి తెలుగు కవయిత్రి అతుకూరి మొల్ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. బిజెపి జిల్లా ఓబిసి మోర్చా ప్రదాన కార్యదర్శి అశ్వినికుమార్ మాట్లాడుతు కవయిత్రి కడప జిల్లా బద్వేల్ సమీపంలోని గోపవరం గ్రామంలో కుమ్మరి కులంలో అతుకూరి కేసనశెట్టి, హనుమంతమ్మ దంపతులకు 1440 మార్చి 13న జన్మించారని, ఆమె సాహిత్యకు కృషి చేసి మొల్ల రామాయణాన్ని కేవలం 870 పద్యాలలో రమణీయమైన శైలిలో కఠినమైన సంస్కృత పదాలు లేకుండా, సామాన్యులకు కూడా అర్థమయ్యేలా రచించారని ఆయన తెలిపారు. ఓబిసి మోర్చా నంద్యాల జిల్లా ఇన్‌చార్జ్ శ్రీరాములు, రాష్ట్ర వాల్మీకి సంఘం డైరెక్టర్ మురళీనాయుడు, మోర్చా పట్టణ అధ్యక్షుడు సురేష్. బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు సిలివేరి వెంకటేష్, సాలివాహన నాయకులు కృష్ణ, సుబ్బారాయుడు,కుమ్మరి సంఘం నాయకులు పాల్గొన్నారు.

పేదలకు ఈద్ కిట్ల పంపిణి..

నంద్యాల హాస్పటల్,మార్చి 13,ప్రభాతవార్త: పట్టణంలోని ఎన్జీవో కాలనీ నారాయణ పాండె హైస్కూల్ అధ్యక్షులు వి.ఖాజా హుస్సేన్, పాఠశాల డైరెక్టర్ డాక్టర్.యాకూబ్, కరస్పాండెంట్ ఇషాక్‌వలి ఆధ్వర్యంలో పేదలకు ఈద్ కిట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి లుగా హారయిన ఇమామ్ వఖాతిబ్ హాఫీజ్‌షేక్ హిదాయతుల్లా సాహెబ్, మౌలానా బషీర్ అహ్మద్ మాట్లాడుతు రంజాన్ పండుగను పురష్కారించుకొని వచ్చే ఆదాయంలో రెండున్నర పర్సేంటేజ్ జకాత్ రూపంలో తీసినటువంటి నిది ద్వారా ఈద్ కిట్లను పండుగను అందరు సుఖసంతోషాలతో జరుపుకోవాలని కిట్లు పంపిణి చేయడం జరిగిందన్నారు. నారాయణ పాఠశాలలో గత నాలుగు ఏళ్ళుగా దాదాపు 250 మంది పేదలకు వితంతువులకు కిట్లను పంపిని చేస్తున్నా మన్నారు. తాహేరా సుల్తానా హెయిర్ సుల్తాన్ ఎడ్యుకేషనల్ సొసైటి మెంబరు వి.యూసుఫ్ సాయివాణి పాఠశాల కరస్పాండెంట్ హుస్సేన్‌బాష, నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారిగా ప్రసాద్‌బాబు

పత్తికొండ,మార్చి 13,ప్రభాతవార్త: పత్తికొండ బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారిగా ప్రసాద్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ప్రసాద్‌బాబు ఈ ప్రాంతంలో అందరికి సుపరిచుతుడని వృత్తి పరంగా అందరిని కలుపుకొని మనస్తత్వం కలిగిన వ్యక్తిని ఆయన ఎన్నికల అధికారిగా సమర్తవంతంగా నిర్వహిస్తారని సీనియర్ జూనియర్ న్యాయవాదులు తెలిపారు.

స్పోర్ట్స్ మీట్ విజేతకు బహుమతి

పత్తికొండ,మార్చి 13,ప్రభాతవార్త: చిన్నారులు ఆరోగ్యంగా మానసికంగా శారీరకంగా ఉల్లాసంగా ఉండడానికి నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ లెవెల్ నిర్వహించారు. శుక్రవారం చైతన్య స్కూల్ నందు శామ్యూల్ పాల్ ఫస్ట్ ప్రైజ్‌ను ప్రిన్సిపాల్ జోష్ చేతుల మీదుగా అందుకున్నాడు. స్కూల్ నందు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంపై విద్యార్తుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీశైలం తొగటవీర క్షత్రియ సంఘం



నందికొట్కూరు,మార్చి 13,ప్రభాతవార్త: శ్రీశైలంలోని అఖిలభారత తొగటవీర క్షత్రియ సంఘం శ్రీ చైడేశ్వరీదేవి నిత్యాన్నదాన సత్రం నిర్వహణ నిమిత్తం శుక్రవారం తాత్కాలిక పాలక కమిటీని అధికారికంగా నియమించడం వర్కింగ్ ప్రసిడెంట్ కొప్పుల సత్యనారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతు ఈ కమిటీ తాత్కాలిక పాలక మండలిగా ఆరు9 నెలలు మాత్రమే ఉంటుందని, ఈ లోగా పూర్తి పాలకమండలి ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. తాత్కాలిక అధ్యక్షుడుగా మోడం వీరాంజనేయ ప్రసాద్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా కొప్పుల సత్యనారాయణ, ఉపాధ్యాక్షురాలు సురువు శ్రీలత, ఉపాధ్యాక్షుడు నలమార అరుణ్‌బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉప్పు సుబ్బరాయుడు, కోశాధికారి నరమాల శ్రీనివాసరావు, ఉప కోశాదికారి చౌడం వెంకటసత్యనారాయణ, ప్రదాన కార్యదర్శి బొమ్మిశెట్టి కృష్ణమూర్తి, కార్యవర్గ సభ్యుడు గుద్దిటి నరసింహులు, కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి దేవరింటి రేణుక, బదినేహాల్ కృష్ణవేణి ఎన్నిక అయినట్లు ఆయన తెలిపారు.

పదిలో ప్రతిఒక్కరు ఉత్తీర్ణత సాధించాలి

బండిఆత్మకూరు, మార్చి 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని జి లింగాపురంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు హెచ్‌ఎం నాగేశ్వర్‌రావు అధ్యక్షతన పది విద్యార్థులకు సరస్వతి పూజ నిర్వహించారు. ఈమేరకు త్వరలో జరిగే పది పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని చదువుల తల్లి సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంఈవో యశోధ, స్పెషల్ ఆఫీసర్ వెంకటరాముడు హాజరయ్యారు. పూజ అనంతరం పది విద్యార్థిని విద్యార్థులకు హాల్‌టిక్కెట్‌లు పంపిణి చేశారు. దాతల సహకారంతో పరీక్షకు కావాల్సిన సామాగ్రిని అందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వేసవిలో చలివేంద్రాలు దాహార్తిని తీరుస్తాయి

రుద్రవరం, మార్చి 13, ప్రభాతవార్త: వేసవి కాలంలో చలివేంద్రాల్లో ఏర్పాటు చేసిన చల్లని నీరు ప్రజల దాహార్తిని తీరుస్తాయని పశుసంవర్థక డిప్యూటి డైరెక్టర్ రమణయ్య అసిస్టెంట్ డైరెక్టర్ డా.మనోరంజన్ ప్రతాప్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆళ్లగడ్డ బస్టాండ్ సమీపంలో బైక్ మెకానిక్ శ్రీరాం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం సమీపించడంతో ఎండబారి నుండి కాపాడుకోవడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయనా న్నారు. ప్రజలు గుమిగూడే ప్రాంతాల్లో దాతలు ఉంటే చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రహదారులో చలివేంద్రాలు ఏర్పాటుచేయడం బాటసారులకు వ్యవసాయ పనులు చేసే కూలీలకు, రైతులకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈకార్యక్రమంలో బైక్ మెకానిక్ శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

పాములపాడు, మార్చి 13, ప్రభాతవార్త: పాములపాడు మండల కేంద్రంలోని ఏపీ మోడల్‌స్కూల్, జడ్పీహెచ్ స్కూల్ రెండు కేంద్రాల్లో పదవ తరగతి విద్యార్థులకు ఈనెల 16 నుంచి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎంఈవో బాలాజీ నాయక్ తెలిపారు. మండలంలోని మొత్తం 10వ తరగతి విద్యార్థులు 444 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. అందులో మోడల్ స్కూల్ నుండి 260, జడ్పీహెచ్ హైస్కూల్‌లో 184 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షకేంద్రాల్లో ఫ్యాన్లు, తాగునీటి వసతి, బెంచిలు, లైటింగ్ అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మోడల్ స్కూల్ చీఫ్‌గా రాజేశ్వరీ, జడ్పీహెచ్‌స్కూల్ చీఫ్‌గా శ్రీదర్‌రెడ్డిలను నియమించినట్లు తెలిపారు.

అన్నదాతల కుటుంబాలలో ఉగాది ఆనందం



ఆస్పరి,మార్చి 13,ప్రభాతవార్త: అన్నదాత సుఖీభవ విడుదల చేయడంతో రైతుల కుటుంబాలలో ఉగాది ఆనందం నెలకొందని జిల్లా కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆలూరు టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి అన్నారు. శుక్రవారం టిడిపి మండల కన్వీనర్ గోవింద్ ఆధ్వర్యంలో ఆలూరు ఏడిఏ చెంగల్రాయుడు అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయం దగ్గర అన్నదాత సుఖీభవ, పి.ఎం.కిసాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఆలూరు నియోజకవర్గంలో 63,317 మంది రైతులకు రూ.35.80 కోట్లు వారి ఖాతాలలోకి జమ చేసినట్లు వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి సంక్షేమ పతకాలు అందించిన దాఖలాలు లేవని సి.ఎం.చంద్రబాబునాయుడు రైతులకు పెద్దపీత వేవాడని కొనియాడారు. ఆలూరు తాలూకాలోని ఆరు మండలాలలో సీసీ రోడ్లు డ్రైనేజీ వంటి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. వేదవతి ప్రాజెక్టు పూర్తి అయితే రైతులకు సాగు తాగు నీరు అందుతుందని ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. వైసిపి మాజీ సి.ఎం. జగన్మోహన్‌రెడ్డి ఒక సైకోలా ప్రవర్తించాడని, ఆయన పరిపాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, 2024 ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితం అయ్యారని, రాబోయే 2029 ఎన్నికల్లో కూడా అత్యదిక మెజార్టీతో కనపరి5చి జగన్‌కు ఒక్క సీటు కూడా రాకుండా ప్రజలు పెద్దఎత్తున తీర్పు ఇస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ సుదర్శన్, సొసైటి చైర్మన్ రత్నమ్మ, డైరెక్టర్లు సంజప్ప, మల్లికార్జున, సొసైటి మాజీ డైరెక్టర్ కృష్ణ, కురువ కార్పోరేషన్ డైరెక్టర్ ఉదయ్‌కుమార్, టిడిపి ప్రదాన కార్యదర్శి శేషాద్రినాయుడు, జనసేన మండల అధ్యక్షులు అరవింద్, టిడిపి యువనాయకులు శ్రీరామ్, నాయకులు నర్సిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, శ్రీనువాసులు, యుగందర్, రాజకుమార్, వరదరాజులు పాల్గొన్నారు.

సరస్వతి నమస్తుభ్యం..



కోసిగి, మార్చి 13, ప్రభాతవార్త : పదో తరగతి పరీక్షలను పదిలంగా రాసేందుకు విద్యార్థులు సిద్దమవుతున్న వేళ..పాఠశాల లో సరస్వతి నమస్తుభ్యం అంటూ సరస్వతి దేవిని స్మరిస్తూ.. తల్లి నిను దలచి పుస్తకమ్ చేతబట్టితిన్ మమ్ము దీవించ రావమ్మా అంటూ విద్యార్థులు ఘనంగా సరస్వతికి పూజలు చేసారు.. శుక్రవారం కోసిగిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో పాటు పాఠశాలలోని విద్యార్థులందరూ తమకు మంచి జ్ఞాపక శక్తి రావాలంటూ పరీక్షలలో మంచి మార్కులు రావాలని ప్రత్యేకంగా పూజలు నిర ్వహించారు.. పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసులు నేతృత్వంలో ఇంచార్జీ హెచ్‌ఎం. రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సరస్వతి పూజ ప్రత్యేకమైన ఆధ్యాత్మికతను సంచరించుకుంది.. పాఠశాలలోని ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించి తమ గురుభక్తిని చాటుకున్నారు.. గురువుల పాదాలకు నమస్కారాలు చేసి తరగతి గదుల్లో తమకు విద్యాబుద్ ్ధలు చెప్పి మంచి మార్గంలో వెళ్లేలా కృషి చేసిన గురువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ సందర్భంగా విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి..అనంతరం పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు భారీ హృదయాలతో తమ తోటి మిత్రులకు వీడ్కోలు పలికి కన్నీటి పర్యంతమయ్యారు.. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

విద్యతోనే.. ఉజ్వల భవిష్యత్తు..!

– ఓలంపియాడ్ సైన్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన శ్రీవివేకానంద విద్యావిహార్ విద్యార్థులు



పాములపాడు, మార్చి 13, ప్రభాతవార్త : పాములపాడు మండల కేంద్రంలోని శ్రీవివేకానంద విద్యావిహార్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇంటర్నేషనల్ ఓలంపియాడ్ సైన్స్ పరీక్షల్లో జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచి గోల్డ్‌మెడల్ సాధించారు. పాఠశాలలోని నాల్గవతరతి, 6వ తరగతి చదువు తున్న తోయ జాక్సి, నాగేంద్రుడు, సింధులు జాతీయస్థాయిలో గోల్ ్డమెడల్ సాధించారు. ఫనింద్ర, సరిత: మధు ప్రియ, వైష్ణవి, విజయ రాజేంద్ర ప్రసాద్, జాతీయస్థాయి ఓలంపియాడ్‌లో ప్రశంస పత్రాలు సాధించారు. ఈసందర ్భంగా మండల వైద్యాధికారి డా.నాగలక్ష్మీదేవి విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్‌ను బహుకరించారు. ఆమె మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్య ఎంతో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందన్నారు. ఈప్రపంచంలో డబ్బుతో వెలకట్టలేనిది విద్య అని విద్యార్థులు ఎంతో లక్ష్యంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్ మాట్లాడుతూ సైన్స్ ఓలంపియాడ్ ఫెడరేషన్ ద్వారా 70 దేశాల్లో నిర్వహించే ఐఎస్ఓఐఎంఈఎన్ఎస్ఓ వంటి నేషనల్ సైన్స్ ఓలంపియాడ్ పోటీల్లో వివేకానంద హైస్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపి 8 గోల్ ్డమెడల్స్‌ను సాధించినటు తెలిపారు. అంతర్జాతీయ ఓలంపియాడ్‌లో జాతీయ స్థాయి ప్రశంస ప్రతాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు సాధించినట్లు తెలిపారు. బిజెపి నాయకులు చల్లా దామోదర్‌రెడ్డి, పాఠశాల ఏవో రాయపాటి శ్రీదేవి, ఉపాధ్యాయులు బాలకృష్ణ, సాజహాన్,సురేంద్ర, రామస్వామి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళా వైద్యులు ఆసుప్రతుల్లో వైద్యసేవలతో పాటు సామాజిక బాధ్యతగా విస్తృత సేవా కార్యక్రమాలు

నంద్యాల, మార్చి 13, ప్రభాతవార్త ప్రతినిధి: అంతర్జాతీయ మహిళా వారోత్ ్సవాల్లో భాగంగా నంద్యాల ఐఎంఏ మహిళా వైద్యవిభాగం ఆధ్వర్యంలో అయ్యలూరు మెట్ట వద్ద ఉన్న నవజీవన్ బధిరుల పాఠశాల బాలికలకు కుట్టు నైపుణ్య శిక్షణ కోసం కుట్టుమిషన్లు విరాళంగా అందజేశారు. ఈసందర ్భగా జరిగిన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నంద్యాల మహిళా వైద్యులు ఆసుప్రతుల్లో వైద్యసేవలు అందించడంతో పాటు సామాజిక బాధ్యతలో భాగంగా విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహణకు ముందుకు రావడం అభినందించదగ్గ విషయం. డా.మాధవి, డా.నర్మదలు మాట్లాడుతూ దివ్యాంగ బాలికలు వృత్తినైపుణ్య శిక్షణతో పాటు ఉన్నత చదువులు కొనసాగించడం అవసరం అన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అందించే సహకారం వినియోగించుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. నవజీవన్ బధిరుల పాఠశాల బాలికలు, పాఠశాల నిర్వాహకులు భాస్కర్, రాజశేఖర్, సిస్టర్ జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్-2026 ఫలితాల్లో ఆకాష్ ఇనిస్టిట్యూట్‌కు అగ్రస్థానం



కర్నూలు విద్య, మార్చి 13, ప్రభాతవార్త: జేఈఈ మెయిన్ 2026 నేషనల్ టెస్ట్ ్ంగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాల్లో ఆకాష్ ఇన్స్టిట్యూట్ విద్యార్థి కాంబ్లే కౌశిక్ 99.80 శాతం సాధించి నగరంతో పాటు తమ సంస్థను అగ్రస్థానంలో నిలిపినట్లు సంస్థ ఆకాడమి రాష్ట్ర హెడ్ యు అమిత్‌కుమార్ తెలిపారు. ఈమేరకు నగర శివారులోని మాంటిసోరి ఇండస్ నందు ఏహెచ్‌ఈ నిఖీల్‌జోషి, ప్రిన్సిపాల్ డా.గాయని రాజశేఖర్, మైండ్స్ ప్రిన్సిపాల్ నిఖిలేశ్వర్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడుతూ తమ సంస్థ తరుపున 15 మంది విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారన్నారు. ముఖ్యంగా ముగ్గురు 99శాతం పైగా సాధించినట్లు తెలిపారు. విద్యార్థుల విజయాలపై స్పదిస్తు ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ చీఫ్ ఆఫ్ అకాడమిక్స్ అండ్ బిజినెస్ హెడ్ మీర్‌కుమార్ మిశ్రా మాట్లాడుతూ తమ విద్యార్థులు సాధించి ఈ అద్భుత ఫలితాలు వారి విద్యపై ఉన్న నిబద ్ధతకు అలాగే అకాష్ విద్యా వ్యవస్థ బలోపేతానికి నిదర్శనం అన్నారు. జేఈఈ మెయిన్ పరీక్ష ద్వారా విద్యార్థులు ఎన్ఐటిలు, ఐఐటీలు, ప్రభుత్వ మద్దతుతో నడిచే ఇతర ఇన్స్టిట్యూట్‌లలో ప్రవేశాలు పొందగలరు. అలాగే జేఈఈ అడ్వాన్స్‌డుకు అర్హత సాధించడానికి ఇది మార్గం.

పుట్టింటి ఆడపడుచుకు..చీర సారతో.. పాదయాత్ర...!

(మొదటి పేజీ తరువాయి) : ఆత్మకూరు మార్చి 13 ప్రభాతవార్త : ఆత్మకూరు వెంకటాపురం నాగలూటి పెద్ద వీరభద్రాలయం మెట్ల మార్గం పెంచారు పెచెరువు భీమనుకులను అటికేశ్వరం వరకు అడవి మార్గంలో పురాతనమైన శైవ క్షేత్రాలను సందర్శిస్తూ పాదయాత్రగా బారులు తీరుతూ ఇసుక వేస్తే రాలనంత భక్తజనముతో నల్లమలలో ఆశీర్వాదం కోసం కర్ణాటక మహారాష్ట్ర భక్తాదులు పాదయాత్రగా తరలి వెళుతున్నారు. మార్గం మధ్యలో కర్ణాటక కు చెందిన అన్నదాన కేంద్రాలు మహారాష్ట్రకు చెందిన కొన్ని ట్రస్టుల ద్వారా అడుగడుగున భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు కర్ణాటక మహారాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి శ్రీశైలంలో జరిగే వాలు ఉగాది బ్రహ్మోత్సవాలను విజయవంతంగా కొనసాగించనున్నారు. భక్తులకు మంచినీటి వసతులు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు కావలసిన ప్రదేశాల్లో అన్నదాన కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఒత్తిడిని అధిగమిస్తే.. విజయం మనదే..!

(మొదటి పేజీ తరువాయి) : ఏదైనా నేర్చుకునే వరకు కష్టంగా ఉంటుంది..నేర్చుకుంటే అన్ని సులువేనన్న విషయాన్ని గమనించాలి.. **చూడకుండా రాయాలి:** చదివిన ప్రతిదీ చూడకుండా రాయాలి.. పరీక్షల్లో తప్పులు లేకుండా రాసిన దానికి మంచి మార్కులు వస్తాయి.. రాస్తే సమయం వృధా కాదు. సాధనవల్ల సామాన్యులు..అసామాన్యులుగా మారుతారు.. పరీక్షల దగ్గర పడుతున్న కొద్ది రెట్టింపు ఉత్సా హంతో చదవాలి.. కష్టమైన సబ్జెక్టుకు ఎక్కువగా ప్రాముఖ్యతను ఇచ్చి ముందుగా పూర్తి చేయాలి.. భయం వీడితే..జయం మనదే అన్న విషయం గుర్తుంచుకోవాలి..
ఒత్తిడిని అధిగమించాలి: పరీక్షల ఒత్తిడిని అధికమించడానికి విశ ్వాసం..పట్టుదల..సంకల్పం.. ఏకాగ్రత పునాదులపై విజయ సాధనాన్ని నిర్మించుకోవాలి.. గతంలో ఎప్పుడు తక్కువ వచ్చిన మార్కులు..వచ్చినంత మాత్రానా ఎప్పుడు అలాగే రావు అనే విషయాన్ని గ్రహించాలి.. తక్కువ మార్కులు రావడానికి గత కారణాలను మాత్రమే విశ్లేషించుకోవాలి.. తప్పులు చేసినట్లు అనిపిస్తే వాటిని తిరిగి చేయకుండా జాగ్రత్త పడాలి.. క్రమ పద్దతిలో చదవాలి.. పాఠ్యాంశాన్ని క్రమ పద్దతిలో చదువుతూ ఎప్పటికప్పుడు పునఃశ్చరణ చేసుకుంటు ఉండాలి.. ఒక్కో అధ్యాయం చదివి చూడకుండా రాసుకుంటే మీ మీద మీకే ఆత్మ విశ్వాసం పెరుగు తుంది.. నేను చేయగలను రాయగలను అనే నమ్మకం ఆత్మ విశ్వాసాన్ని పట్టుదలను పెంచుతుంది... కావున పదవ తరగతి పరీక్షలను రాసే విద్యార్థులకు ప్రభాతవార్త తరుపున ఆల్ ది బెస్ట్..

అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ 3.0 రైతులకు వరం

(మొదటి పేజీ తరువాయి) : సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించుకుందామన్నారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, పీఏసీఎస్ చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి, మండల కన్వీనర్ పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ రవణమ్మ, పాణ్యం మార్కెట్‌యార్డు చైర్మన్ గీత, సీనియర్ నాయకుడు బిడుదూరి సీతారామిరెడ్డి, వడ్డు లక్ష్మీదేవి, ఈశ్వర్‌రెడ్డి, పంట రామచంద్రారెడ్డి, కంది శ్రీనివాసులు, కృష్ణయాదవ్, శ్రీనివాసయాదవ్, ఏడీఏ జయప్రకాష్, తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీఓ వాసు దేవగుప్త, ఏఓ పవన్‌కుమార్, అన్నిగ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

– రైతులు పండించిన మొక్కజొన్న పంట పరిశీలించిన ఎమ్మెల్యే ::
పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి గడివేముల గ్రామంలో రైతులు సాగుచేసిన మొక్కజొన్న పంటను పరిశలించారు. జొన్న, మొక్కజొన్న రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేవని, ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు.

– జొన్న, మొక్కజొన్న కొనుగోలుపై అధికారులకు ప్రపోజల్ చేస్తాం – జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ :: అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మూడో విడత పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్‌ను మండల రైతులు మండలవ్యాప్తంగా జొన్న, మొక్కజొన్న పంటను అధిక మొత్తంలో సాగు చేశామని, వాటిని రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కోరగా జాయింట్ కలెక్టర్ వెంటనే కొనుగోలు చేయాలన్న ప్రపోజల్‌ను రాష్ట్ర స్థాయి, ఉన్నతాధికారులు, మంత్రుల దృష్టికి పంపుతామన్నారు. అలాగే మండలంలో కొన్ని పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సంబంధించి తల్లికి వందనం నగదు తల్లుల ఖాతాల్లో జమ కాలేదని దృష్టికి తీసుకెళ్లగా, వాటిని రెక్టిపై చేయడానికి అవకాశం ఉందని, నగదు జమ కాని విద్యార్థుల డేటాను పరిశీలించి, వివరాలను సరిచేసి తమకు తెలపాలని ఎంఈఓకు తెలియజేయాలన్నారు. త్వరలోనే తల్లికి వందనం నగదును జమ చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామాల్లో రైతులు ధాన్యం ఆరబోయడానికి ల్యాండు ఏర్పాటు చేసుకుంటే ప్లాట్ ఫాం ఏర్పాటుకు ప్రపోజల్ పెట్టి వాటి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాలు పదిలం..

కోసిగి, మార్చి 13, ప్రభాతవార్త : ఈ నెల 16వ తేది నుండి జరుగనున్న పదో తరగతి పరీక్షలకు సంబందించి పరీక్ష కేంద్రాలు పదిల పరిచారు..కోసిగి విద్యాధికారులు ఎంఈవో-1 బాలయ్య, ఎంఈవో-2 శ్రీనివాసుల ఆధ్వర్యంలో కోసిగిలోని నాలుగు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.. ఇందుకు సంబందించి పరీక్షలు రాసే విద్యార్థులకు అవసరమైన బెంచీలను సమకూర్చారు.. కాగా నాలుగు పరీక్ష కేంద్రాలకు సంబందించి రెండు పరీక్ష కేంద్రాలు బాలుర ఉన్నత పాఠశాలలో ఎ మరియు బి కేంద్రాలుగా, అలాగే బాలికల ఉన ్నత పాఠశాల, మౌంట్ కార్మెల్ పాఠశాలలను ఎంపిక చేయడం జరిగినట్లు తెలిపారు.. ఇక ఏ కేంద్రంకు సంబందించి 240మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు, బి కేంద్రానికి 239 మంది, బాలికల ఉన ్నత పాఠశాలలో 342 మంది, మౌంట్ కార్మెల్ పాఠశాలలు 360 విద్యార్థులు పరీక్షలను రాస్తున్నట్లు ఎంఈవో బాలయ్య తెలిపారు.. ఇక ఆయా కేంద్రాలకు సంబందించి పరీక్షల నిర్వహకులుగా ఏ కేంద్రానికి ఛీఫ్‌గా సుజాత, డిపార్టుమెంట్‌గా రాజాసాహెబ్, బి కేంద్రానికి ఛీఫ్‌గా కాసింబి, డిపార్టుమెంట్‌గా బసవరాజు, బాలికల ఉన్నత పాఠశాలపరీక్ష కేంద్రానికి ఛీప్‌గా పరిమళదేవి, డిపార్టుమెంట్‌గా సుధాకర్‌బాబు, మౌంట్ కార్మెల్‌పాఠశాలకు ఛీఫ్‌గా సుధాకర్‌రెడ్డి, డిపార్టుమెంట్‌గా నాగరత్నమ్మలు వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు.. పదో తరగతి పరీక్షలకు సంబందించి మండలం మొత్తం మీద సుమారు 1187 మంది విద్యార్థులు పరీక్షలను రాస్తున్నట్లు తెలిపారు..

చలివేంద్రం ఏర్పాటు



కొత్తపల్లి, మార్చి 13, ప్రభాతవార్త: మండల కేంద్రం కొత్తపల్లి తహశీల్దార్ కారా ్యలయంలో తహశీల్దార్ ఉమారాణి చలివేంద్రాన్ని ప్రారంభించారు. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో వుంచుకొని వేసవికాలంలో సమీపి స్తుండడంతో చలివేంద్రం ఏర్పాటుచేసినట్లుతెలిపారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చేప్రజలు రైతుల సౌలభ్యం కోసం ఈచలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. డిప్యూటి తహశీలా ్దర్‌లు పెద్దన ్న,ఆరుణ,అయా గ్రామాలవిర్వోలు పాల్గొన్నారు.

సర్వం.. సిద్ధం..!



రుద్రవరం, మార్చి 13, ప్రభాతవార్త: రుద్రవరంలో మండలంలో మార్చి 16 నుంచి జరగనున్న పదవతరగతి పరీక్షలకు సర్వం సిద్ధమని ఎంఈవో వెంకటస్వామిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ పదవతరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా ముందస్తుగా రుద్రవరం పోలీస్‌స్టేషన్‌లో పదవతరగతి ప్రశ్నాపత్రాలను ముందస్తుగా భద్రపరిచినట్లు ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శ్రీకన్యకాపరమేశ్వరీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండలంలోని నర్సాపురం గ్రామంలోని సెయింట్ తోమస్ మార్తోమా పాఠశాలల్లో పదవతరగతి పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకే ంద్రాల్లో సుమారు 432 మంది విద్యార్థులు పరీక్షలు రాయడానికి సిద్దంగా ఉన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం బెంచిలు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి వసతితో పాటు వైద్యసేవలు అందివడానికి వైద్యసిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్‌శాఖ వారి 144 సెక్షన్ అమలులో ఉంటుందని పరీక్షలు పకడ్బందిగా నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు పరీక్ష సమయం కంటే ముందుగానే పరీక్ష కేంద్రాల్లో ఉండాలని ఆయన తెలిపారు.

శ్రీశైలానికి కాలినడకన వెళ్లె కన్నడ భక్తులకు అన్నదానం



పాములపాడు, మార్చి 13, ప్రభాతవార్త: ఉగాది సందర ్భంగా శ్రీశైలానికి కర్నాటక, మహారాష్ట్రాల నుండి కాలినడకన వెళ్లె భక్తులకు పాములపాడు మండలంలోని జూటూరు గ్రామ సమీపంలో నందికొట్కూర్ గ్రామానికి చెందిన తెప్పలి కుళాయిప్ప, తెప్పలి లక్ష్మీ ఆధ్వర్యంలో భక్తులకు ఉదయం టిఫిన్ అల్పాహారం, మధ్యాహ్నం పరమాన్నభోజన కార్యక్రమం నిర్వహించారు. శ్రీశైల మల్లన్న సన్నిధికి ఎండలు సైతం లెక్కచేయకుండా ఎంతో విశ్వాసంతో కాలినడకన వెళ్తున్న భక్తులకు అన్నదానం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని కుళాయిప్ప తెలిపారు. మా పెద్దలు చిన్నపుల్లయ్య, మౌలాలమ్మ ఆశీస్సులతో ఈకార్య క్రమం నిర్వహిచినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జూజూరు సర్పంచ్, గ్రామ పెద్దలు నాయిని కృష్ణయ్య, నాయిని రామస్వామి, నాయిని మధుసూధన్‌రావు, నాయిని ఉపేంద్రలు పాల్గొన్నారు.

రద్దుచేసిన 10వ తరగతి పరీక్షాకేంద్రం పునరుద్దరణ

పగిడ్యాల, మార్చి 13,ప్రభాతవార్త : స్థానిక పగిడ్యాల జెడ్పీపాఠశాలలో 1991-92లో 10వ తరగతి పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. 2016-17వరకు కొనసాగుతూవచ్చింది. దీంతో పాటు ఏపి మోడల్‌స్కూల్‌లో ఏర్పాటు చేశారు. పగిడ్యాల, నెహ్రూనగర్, ముచ్చుమర్రి, కస్తూర్బా, ప్రాతకోట పాఠశాలల విద్యార్థులు 10వతరగతి పరీక్షలు రాస్తువచ్చారు. అయితే నెహ్రూనగర్,ముచ్చుమర్రి విద్యార్థులకు 2023-24లో ముచ్చుమర్రి జెడ్పీపాఠశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసి పగిడ్యాల పరీక్షా కేంద్రం రద్దుచేశారు. దీంతో పగిడ్యాల, కస్తూ ్ర్బా, ఏపిమోడల్ స్కూల్, ప్రాతకోట పాఠశాలల విద్యార్థులకు లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కం బాలికల గురుకులంలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. " సుదూరంలో పరీక్షా కేంద్రం ఏర్పాటుతో 10వ తరగతి విద్యార్థులు ఇక్కట్లు - ఏపి మోడల్ స్కూల్‌లో రద్దుచేసిన 10వతరగతి పరీక్షా కేంద్రం పునరుద్దరించాలి -10వ తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులు జిల్లా అధికారులకు మొర " అనే శీర్షికన జాతీయ వార్త దినపత్రికలో 2025 నవంబరు 10వతేదీన వచ్చిన వార్తకు స్పందించిన విద్యాశాఖ ఉన్నతాధికారులు పగిడ్యాల జెడ్పీపాఠశాలలో పరీక్షా కేంద్రం పునర్దురించడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ వార్త పత్రికకు అభినందనలు తెలిపారు. 2026-27 విద్యాసంవత్సరానికి పరీక్షా కేంద్రంలో 169మంది రెగ్యూలర్ విద్యార్థులు నలుగురు ప్రైవేట్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు హెచ్ఎం కె.మధుసూధనరావు తెలిపారు.

పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నగదు బదిలీ ప్రత్యక్ష ప్రసారం



బనగానపల్లె, మార్చి 13 ప్రభాతవార్త: పట్టణంలోని గుత్తి రోడ్డులో ఉన్న యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో శుక్రవారం వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 22వ విడత నగదు బదిలీ మరియు అన్నదాత సుఖీభవ మూడవ విడత నగదు బదిలీ కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం కేవీకే సీనియర్ సైంటిస్ట్ హెడ్ జి. ధనలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమలవుతున్న పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందుతున్నదని తెలిపారు. ఈ పథకాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.4,000 మరియు కేంద్ర ప్రభుత్వం రూ.2,000 చొప్పున ప్రతి రైతుకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. రైతులు ప్రకృతి లేదా సేంద్రీయ వ్యవసాయ విధానాలను పాటించి రసాయన ఎరువులపై ఖర్చు తగ్గించుకోవడంతో పాటు నేల ఆరోగ్యం, మనుషుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కోయిలకుంట్ల సహ వ్యవసాయ సంచాలకులు సుధాకర్ మాట్లాడుతూ మండలాల వారీగా లబ్ధిదారుల వివరాలను తెలియజేశారు. అనంతరం కేవీకే శాస్త్రవేత్తలు భూసార ఆధారిత ఎరువుల యాజమాన్యం, నవధాన్యాల సాగు ద్వారా నేల ఆరోగ్యం పరిరక్షణ, పప్పుధాన్యాల సాగు, రెండంచెల విధానంలో కోళ్లు, పొట్టేళ్ల పెంపకం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ భూషన్న, మండల వ్యవసాయ అధికారులు సుబ్బారెడ్డి (బనగానపల్లె), జ్యోతి (సంజామల), సుధాకర్ రెడ్డి (కోయిలకుంట్ల), శారదమ్మ (కొలిమిగుండ్ల), కేవీకే అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ కుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నేడు మంత్రి బిసి అవుకు రాక..

అవుకు, మార్చి 13, ప్రభాతవార్త: రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నేడు అవుకు పట్టణానికి రానున్నట్లు అవుకు మండల టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ అరుణ్ కుమార్ నాయక్ శుక్రవారం తెలిపారు. అవుకు పట్టణంలోని తేరు వీధి నుండి మండపం వీధి వరకు జరుగుతున్న ఆర్ అండ్ బి రోడ్డు డ్రైన్ అభివృద్ధి పనులు, నూతనంగా నిర్మాణం జరుగుతున్న పలు సిసి రోడ్లను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పరిశీలించనున్నారని అన్నారు. మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు కార్యక్రమానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు.

మత సామరస్యానికి ప్రతీకలు ఇఫ్తార్ విందులు

కర్నూలు అర్బన్, మార్చి 13, ప్రభాతవార్త: పవిత్రమైన రమజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు, కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో, జిల్లా మైనారిటీ విభాగం పర్యవేక్షణలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, న్యాయవాది బోయ క్రాంతి నాయుడు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ రమజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి, సోదరభావానికి మరియు పరస్పర గౌరవానికి ప్రతీకలని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఇండియా కూటమి నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు మరియు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మరియు మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ యన్ సి బజారన్న, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, కేకేసి సెల్ చైర్మన్ ఎజాజ్ అహ్మద్ కాంగ్రెస్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్ రియాజుద్దీన్, మహమ్మద్ నూర్, వశీ భాష, రాఘవేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తెలుగు సాహిత్యంలో మొల్ల సేవలు చిరస్మరణీయ

కర్నూలు అర్బన్, మార్చి 13, ప్రభాతవార్త : తొలి తెలుగు మహిళా కవయిత్రిగా ప్రసిద్ధి చెందిన మొల్ల జయంతి సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ, తెలుగు సాహిత్యంలో మొల్ల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆమె రచించిన మొల్ల రామాయణం తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించిందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి మొల్ల వారి జీవితం ప్రేరణగా నిలుస్తుందని, వారి సాహిత్య వారసత్వాన్ని ప్రతి తరం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఎస్వీ విజయ మనోహరి అన్నారు. ఈ సందర్భంగా మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర నాయుడు, టౌన్ ప్రెసిడెంట్ బబ్లూ, కార్పొరేటర్ మునియమ్మ, మంగమ్మ, కమల, గద్దరాశేఖర, మల్లి, కంటు, గ్యాస్ సీను, భాష, రాము, శ్రవణ్, పూర్ణ, భరత, నాగరాజు, కన్నా పాల్గొన్నారు.

బుగ్గనను విమర్శించే స్థాయి మీకు లేదు



డోన్, మార్చి 13, ప్రభాతవార్త : రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదని రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం వైసీపీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టాదారు పాసు బుక్కులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా పో దొడ్డి గ్రామం చెందిన రైతుకు చెందిన పొలాన్ని ఆక్రమించారని టిడిపి మండల నాయకులు విమర్శించడం సిగ్గుచేటు అన్నారు మా నాయకుడు ఒకరికి సహాయం చేసేవాడు కానీ ఆక్రమించుకునే గుణం మా నాయకుడికి లేదని పేర్కొన్నారు విమర్శించే ముందు తెలుసుకొని మాట్లాడాలని హేతువు పలికారు. రాజారెడ్డి తప్పు చేసి ఉంటే నిరూపించుకోవచ్చని చాలెంజ్ విసిరారు. కబ్జా చేసే గుణం టిడిపి నాయకులకే చెందిందని పేర్కొన్నారు. మాజీ మంత్రి బుగ్గనను విమర్శించే ముందు తెలుసుకొని మాట్లాడాలని చూపించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బద్దల రాజకుమార్ మండల పట్టణ అధ్యక్షులు మల్లికార్జు రెడ్డి సోమేశ్ యాదవ్ జాకీర్ హుస్సేన్ మల్లంపల్లి రామచంద్రుడు చంద్ర కౌన్సిలర్ దినేష్ గౌడు ఆర్ట్ రమణ వెంకటరాముడు ఆవలదొడ్డి సర్పంచ్ మద్దిలేటి కురుకుంద హరి పూజారి వంశీ పాలుట్ల రఘురాం దారా ప్రతాప్ రెడ్డి మెట్టుపల్లి వెంకటేశ్వర రెడ్డి ఎర్రి స్వామి కుమ్మరి రాజు పాతపేట రఫీ డీలర్ సుంకన్న ఎల్ఈశ్వర్ పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయం

వెలుగోడు, మార్చి13, ప్రభాతవార్త : రాష్ట్రంలో రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధేయ్యమని అత్మకూరు మార్కెట్ యాడ్ చైర్మన్ వంగాల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అర్ఎస్కే 3 వెలుగోడు కార్యాలయంలో ఏఓ స్వాతి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించిన ఈ కార్యక్రమ సందేశాన్ని డిజిటల్ స్క్రీన్ ద్వారా రైతులకు చూపించారు. అయన మాట్లాడుతూ మొదటి విడతలో వెలుగోడు మండలంలోని 5,827మంది లబ్దిదారులకు రూ.3కోట్ల 38లక్షల రూపాయలు వారిబ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.. అర్ఐ సత్యనారాయణరెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షులు ముల్లా అబ్దుల్ కలాం, సింగిల్ విండో చైర్మన్ మండ్ల శివశంకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రమణ, రఘుస్వామి రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి శీలం వీరభద్రుడు, భాజపా మండల అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, ప్రతాప్ అచారి, నాగేశ్వరరావు, జనసేన నాయకులు షాలు భాషా, చిన్న వలి, రైతులు, తెదేపా నాయకులు, వ్యవసాయశాఖ సిబ్బంది అంజిత్ రెడ్డి, అశోక్, నాగమణి కార్యకర్తలు పాల్గొన్నారు.

మాషా అల్లా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



హొళగుంద, మార్చి 13, ప్రభాతవార్త; మండలకేంద్రమైన హొళగుందలోని బస్టాండులో మాష అల్లా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ దిలీప్‌కుమార్ గురజాల హాజరయ్యారు. ఎస్ఐ దిలీప్‌కుమార్ చేతులమీదుగా రిబ్బన్ కట్ కత్తిరించి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎస్ఐ దిలీప్‌కుమార్ గురజాల మాట్లాడుతూ వేసవికాలంలో ఎండలు పెరుగుతున్న దృష్ట్యా నిత్యం ప్రయాణికులతో, ప్రజలతో రద్దీగా ఉండే బస్టాండులో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. మాష అల్లా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మరెన్నో ప్రజా ప్రయోజనకర కార్య క్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం మాషా అల్లా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఎస్ఐ దిలీప్ కుమార్ గురజాల, టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్‌సుభాన్, షఫీవుల్లా తదితరులను శాలువాతో ఘనంగా సన్మానించారు. మాషా అల్లా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మహబూబ్‌బాషా, జమియతే అహలే హదీస్ అధ్యక్షుడు సాదిక్, కోశాధికారి ఉమర్, టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షుడు మోయిన్, సొసైటీ సభ్యులు శాలి షబ్బీర్, షఫీ, రఫిక్, సుభాన్, చాంద్, షాకీర్, తాహెర్ పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్

బనగానపల్లె, మార్చి 13, ప్రభాతవార్త: పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాషా నందికొట్కూరు నుంచి రోజు దాదాపు 90 నుంచి 100 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి బనగానపల్లెకు విధులకు రావాల్సి రావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇటీవల ప్రభాతవార్త దినపత్రికలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ దూర ప్రయాణం కారణంగా కార్యాలయ పనులు ఆలస్యం అవుతున్నాయని, స్థానిక ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని ఆ కథనంలో ప్రస్తావించబడింది. ఈ కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం మహబూబ్ బాషా సెలవుపై వెళ్లడంతో, ఆళ్లగడ్డ పట్టణంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్‌ను బనగానపల్లె ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా నియమించారు. ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనిల్ కుమార్ గతంలో సిరివెళ్లలో రెండు సంవత్సరాల పాటు సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేశారు. అనంతరం ఆళ్లగడ్డ పట్టణంలో దాదాపు ఒకటిన్నర సంవత్సరం సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించారు. అక్కడి నుంచి ఆయనను బనగానపల్లెకు ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

క్రీస్తు సిలువ శ్రమలు ప్రతిఒక్కరూ గుర్తించుకోవాలి

ఆదోనిలీగల్, మార్చి 13, ప్రభాతవార్త; ప్రపంచ మానవాళికి ఆదర్శప్రాయుడైన దైవ సంభూతుడు క్రీస్తు ప్రభువు పడిన శ్రమలు ప్రతిఒక్కరూ గుర్తించుకోవాలని ఆదోని కతోలిక చర్చి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ గుడుగునూరు ప్రవీణ్ పేర్కొన్నారు. గుడ్ ఫ్రైడే ఉపవాస దినాల్లో భాగంగా పట్టణంలోని మండిగిరి బాలయేసు చర్చిలో సిలువ శ్రమలు గురించి ఆధ్యాత్మిక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చర్చిలో దివ్యబలి పూజలు సమ్పపంచి మాట్లాడారు. నేటి సమాజంలో జీవన మనుగడ సాగించాలంటే ప్రతిఒక్కరూ దైవభక్తితో పాటు, క్రమశిక్షణ, వినయ విధేయ, ఏకాంత ప్రార్థనలు కూడా అవసరమన్నారు. హాజరైన భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గురువులు, కన్యస్త్రీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల్లో కట్టడాలు నిర్మిస్తే ఎలా..

మద్దికెర, మార్చి 13, ప్రభాతవార్త; మండలకేంద్రమైన మద్దికరలోని మద్దమ్మకుంట సమీపాన కొందరు ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని సమాచారం రావడంతో శుక్రవారం తహసీల్దార్ ఆదేశాల మేరకు వీఆర్వో రంగస్వామి, రెవెన్యూ సిబ్బంది అక్కడికి వెళ్లి స్థలాన్ని పరిశీలించారు. అక్కడ ఎలాంటి కట్టడాలు నిర్మించకూడదని తహసీల్దార్ ఆదేశాలు జారీ చేశారని, స్థలం యదావిధిగా అలానే ఉండాలని, స్థలంఒ బండలు నాటిన వారి వివరాలను తెలుసుకుని వారికి నోటీసులఉ ద్వారా తెలియజేస్తామన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురైనట్లు ఎవరైనా ఫిర్యాదు చేస్తే, ఫిర్యాదు చేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

ప్రసూన గ్యాస్ట్రో పీడియాట్రిక్ కేర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

ఆదోనిటౌన్, మార్చి 13, ప్రభాతవార్త; ఆదోని పట్టణంలోని ఎస్కేడీ కాలనీ జీరో రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రసూన గ్యాస్ట్రో పీడియాట్రిక్ కేర్ ఆసుపత్రిని శుక్రవారం ఎమ్మెల్యే పార్థసారథి ప్రారంభించారు. ఇక్కడ గ్యాస్ట్రో నిపుణులు డాక్టర్ ప్రసూన, శిశు వైద్యనిపుణులు డాక్టర్ హరిహరన్ యూకే అనుభవం 24 గంటలపాటు అందుబాటులో ఉండి అత్యాధునిక చికిత్స అందిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం కోరారు. పీడియాట్రిక్ డాక్టర్ పి.హరిహరన్ మాట్లాడుతూ పురిటి పిల్లలు మరియు చిన్నారుల్లో బరువు తక్కువగా పుట్టిన పిల్లలకు, ఉమ్మనీరు మింగిన కేసులు, వాంతులు, విరేచనాలు, నిమోనియా, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, పసిరికలు, చికున్‌గున్యా, మూర్ఛవ్యాధి అన్ని రకాల విష జ్వరాలకు ప్రత్యేకంగా చికిత్సలు ఉంటాయని తెలిపారు.

ప్రతి మహిళకు రూ.1500 మంజూరు చేయాలి

మంత్రాలయం, మార్చి 13, ప్రభాతవార్త; రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యిందని, నిరుద్యోగభృతి రూ.3 వేలు, మహిళలకు రూ.15 వేలు అందించకుండా కాలయాపన చేస్తోందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.భాస్కర్‌యాదవ్ అన్నారు. శుక్రవారం పి.తండా గ్రామంలో గడపగడపకు సీపీఐ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడాబడా పారిశ్రామిక వేత్తలకు సహకారం అందిస్తోందన్నారు. మధ్య తరగతి రైతులకు చిన్న వ్యాపారస్తులకు కార్మికవర్గాలకు అసంఘటితరంగ కార్మికులకు కేంద్ర ప్రభుత్వ బీమా పేరుతో డబ్బులు వసూలు చేస్తుందే తప్పా కార్మికులను ఆదుకోవడంలో విఫలమయ్యిందన్నారు. సీపీఐ మండల కార్యదర్శి ఎస్.లక్ష్మన్ననాయక్, సహాయ కార్యదర్శి ఎ.ఈరన్న, ఓంకార్‌నాయక్, ఈరన్ననాయక్, బజారినాయక్, రంగానాయక్, లుక్కెప్పనాయక్, బదినెప్పనాయక్, బొడ్డన్ననాయక్, మధునాయక్ పాల్గొన్నారు.

ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి ఉత్సవాలు

బనగానపల్లె, మార్చి 13, ప్రభాతవార్త: నంద్యాల జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు మద్దయ్య ఆధ్వర్యంలో కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బనగానపల్లె పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ముందర ఉన్న కవయిత్రి మొల్లమాంబ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ 16వ శతాబ్దానికి చెందిన తొలి తెలుగు మహిళా కవయిత్రిగా ప్రసిద్ధి చెందారు. ఆమె రామాయణ కావ్యాన్ని తెలుగులోకి అనువదించి గొప్ప ఖ్యాతిని సంపాదించారు. కవయిత్రి మొల్లమాంబ ఖ్యాతిని గుర్తించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మార్చి 13న మొల్లమాంబ జయంతి ఉత్సవాలను ప్రభుత్వ స్థాయిలో నిర్వహించాలని ఆదేశిస్తూ జీవో జారీ చేసింది. ఆ మేరకు గతంలో కలెక్టర్ కార్యాలయాలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో మొల్లమాంబ జయంతి ఉత్సవాలు నిర్వహించబడ్డాయి. మొల్లమాంబ మన కుమ్మర సమాజానికి చెందిన తెలుగు ఆడపడుచు కావడం గర్వకారణమని సంఘం నాయకులు తెలిపారు. అందులో భాగంగా ప్రతి సంవత్సరం మార్చి 13న బనగానపల్లె నియోజకవర్గ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మొల్లమాంబ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. బనగానపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. నంద్యాల జిల్లా అధ్యక్షులు మద్దయ్య, గౌరవాధ్యక్షులు బాబయ్య, కె. సురేష్, శివరామ్, నాగరాజు, నాగభూషణం, దస్తగిరి, మహేష్, గోవిందన్న, సుబ్బయ్య, వెంకటసుబ్బయ్య, వెంకటాపురం నాగరాజు, వెంకటాపురం నాగిశెట్టి, దామోదర్, వెంకటాపురం హరి, రామసుబ్బయ్య, సొంగల రవి, మద్దిలేటి, రామాపురం హరి, శ్రీను, నాగేంద్ర, సూరి, వెంకటాపురం హరి, మనోహర్, నాగమయ్య, రాజేశ్వరి, ప్రసన్న, లక్ష్మి, శ్వేత, నాగలక్ష్మమ్మ, లక్ష్మి మణి పాల్గొన్నారు.

ఎంబిఏలో గోల్డ్‌మెడల్ సాధించిన హారిక

పాములపాడు, మార్చి 13, ప్రభాతవార్త: పాములపాడు మండలం భానకచర్ల గ్రామం నరసింహులు, సుశీలమ్మ దంపతుల కూతురు హారిక యోగి వేమన యూనివర్శిటి కడప నందు ఎంబిఏలో యూనివర్శిటి టాపర్‌గా నిలిచి గోల్డ్‌మెడల్ సాధించారు. శుక్రవారం యోగి వేమన యూనివర్ శిటి కడప నందు వివిధ సబ్జెక్టులలో టాపర్‌గా నిలిచినవారికి రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా గోల్డ్‌మెడల్ అందజేశారు. అందులో పాములపాడు మండలం భానకచర్ల గ్రామానికి చెందిన హారిక ఎంబిఏలో గోల్డ్‌మెడల్ అందుకున్నారు. హారికకు చిన్నప్పటి నుండి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి పేద కుటుంబం నుండి కష్టపడి ఎంతో కృషి పట్టుదలతో చదివి యూనివర్శిటి టాపర్‌గా నిలవడంపై ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆవుల వెంకటనారాయణరెడ్డి, గ్రామ సర్పంచ్ ఆవుల జయసుధ, ప్రముఖ వైద్యులు డా.నాగన్నలు హారికను అభినందించారు. గ్రామస్థులు సైతం హారికకు అభినందనలు తెలిపారు.

ఐకేపి భవనంలో ఆంధ్ర అక్షర సమావేశం



పగిద్యాల, మార్చి 13, ప్రభాతవార్త : స్థానిక ఐకేపి భవనంలో శుక్రవారం ఎపిఎం కళావతి అధ్యక్షతన ఆంధ్ర అక్షర కాక్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఆదివారం నిర్వహించే పరీక్షలకు సంబంధించి ప్రశ్నపత్రాలతోపాటు పెన్నులు డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహిమాన్ చేతులమీదుగా ఎపిఎం అందజేయించారు. ఏపిఓ మద్దిలేటి, మండలమహిళాసమాఖ్య పగిద్యాల అధ్యక్షురాలు, ప్రాతకోట నిర్మల, సీసీలు జంగిలయ్య, శ్రీనివాసులు, సువర్ణమ్మ, మేరి విఒఎస్‌లు ఫీల్డు అసిస్టెంట్‌లు, పాల్గొన్నారు.

లక్ష్మాపురంలో అన్నదాత సుఖీభవ

పగిద్యాల, మార్చి 13, ప్రభాతవార్త : పగిద్యాల మండలం లక్ష్మాపురంలో శుక్రవారం ఏఓ డి.మురళీధర్ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ లాంచింగ్ ప్రోగ్రాం లైవ్ టెలికాస్ట్‌ను రైతులకు చూపించారు. ఈ సంద ర్భంగా ఏఓ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ 22 విడత పిఎం కిసాన్ అమౌంటును రైతుల ఖాతాలోకి జమచేసే ప్రోగ్రాం ప్రారంభించగా, అదేవిధంగా సిఎం చంద్రబాబు 3వ విడత అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాల్లోకి అమౌంటు జమచేసే కార్యక్రమం ప్రారంభించారన్నారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకంలో బాగంగా పగిద్యాల మండలంలో 3137మంది రైతుల కుటుంబాలకు లబ్ధిచేకూరుతుందనీ అదేవిధంగా రూ. 1కోటి 85లక్షలు 3వ విడతలో రైతుల ఖాతాల్లోకి జమచేయడం జరుగుతుందనీ ఏఓ డి.మురళీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సగినేల వెంకట రమణ, మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కొట్టం శంకర్, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి గోవిందు, ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌చార్జ్ సుబ్బమ్మ, ఐసిఆర్‌పి చెన్నమ్మ, విహెచ్ఏ వెంకటేష్, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆదోని మహిళా జర్నలిస్ట్ గోల్డ్ మేడల్స్

కర్నూలు సిటీ, మార్చి 13, ప్రభాతవార్త : యోగివేమన విశ్వవిద్యాలయం స్నానకోత్సవంలో జర్నలిజం పిజి కోర్సులో ఆదోనికి చేందిన మహిళా జర్నలిస్ట్ తస్లీమా రెండు గోల్డ్ మేడల్స్ గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతులు మీదుగా 174 మంది లో టాప్10 మందిలో ఆదోని తస్లీమా ఉండటం గర్వకారణం పదిమందికి గవర్నర్ చేతులుమీదుగా మేడల్స్ పంపిణీ చేశారు. ఆదోని మహిళా జర్నలిస్ట్ గోల్డ్ మేడల్స్ గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతులు మీదుగా అందుకోవడము గర్వంగా ఉందని అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు ఆదోనికి గర్వకారణం అంటున్నారు.

పరామర్శించిన అంగన్ వాడిల సంఘం రాష్ట్ర ప్రతినిధులు

వెల్దుర్తి, మార్చి 13, ప్రభాతవార్త : ఈ నెల 5న వెల్దుర్తి సమీపంలో గుర్తుతెలియని వాహనం ఆటోను ఢీ కొన్న ప్రమాదంలో వెల్దుర్తి మండల సీనియర్ పాత్రికేయుడు అమీర్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్, ఏఐటీయూసీ అనుబంధం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలిత, ప్రతినిధుల బృందం శుక్రవారం పాత్రికేయుడు ఇంటికి వెళ్లి పరామర్శించారు. రాష్ట్ర నాయకురాలు లలిత మాట్లాడుతూ ప్రస్తుతం అమీర్ ఆరోగ్యం బాగుందని, ఇంకా తలకు, చేతులకు, కాళ్లకు, కంటి దగ్గర, గాయాలు ఉన్నాయన్నారు. పూర్తిగా కోలుకోవడానికి కొంచెం సమయం పడుతుందని డాక్టర్ చెప్పారన్నారు. పాత్రికేయుడిని పరామర్శించిన వారిలో ఈదమ్మ, జ్యోతి, హెప్సిబా, వరలక్ష్మి, సుజాత ఉన్నారు.

జంగాల కాలనీలో త్రాగునీటి సమస్య పరిష్కరిస్తాం..!

వెల్దుర్తి, మార్చి 13, ప్రభాతవార్త : వెల్దుర్తి పట్టణ సమీపంలోని 44వ జాతీయ రహదారి ప్రక్కన ఉన్న జంగాల కాలనీలో ఏర్పడిన త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని మండల టిడిపి అధ్యక్షుడు బలరాం గౌడ్, వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్ రెడ్డి అన్నారు. అక్కడ త్రాగునీటి పైపులైన్లు పాడైపోయిన విషయం తెలుసుకొని శుక్రవారం వారు సంబంధిత అధికారులతో కలిసి వాటిని పరిశీలించారు. డిప్యూటీ ఎంపీడీవో రవికిషోర్, ఆర్ డబ్ల్యూఎస్ ఎఇ మునెయ్య, పంచాయతి సెక్రటరీ లక్ష్మీనాథ్ లతో కలిసి కాలనీ ప్రజల సౌకర్యం కోసం తక్షణమే త్రాగునీటి సరఫరా సమస్యపై వారు చర్చించారు. కాలనీవాసులకు త్రాగునీటిసమస్యను పరిష్కరించాలని వారు అధికారులకు సూచించారు. తెదేపా నాయకులు ఎర్ర బజార్, పసుల సిద్ధ, యూనిట్ ఇంచార్జ్ రాంబాబు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి

దేవనకొండ, మార్చి 13, ప్రభాతవార్త; గ్రామాల అభివృద్ధికి ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మల్లెపల్లి రంగడు పేర్కొన్నారు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ ఆదేశాల మేరకు పి.కోటకొండ గ్రామంలో శుక్రవారం ఇంటింటికి మీ వైకుంఠం జ్యోతి పోస్టర్‌లను విడుదల చేశారు. ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మల్లెపల్లి రంగడు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు అందరూ కలిసి ఇంటింటికి వైకుంఠం జ్యోతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఇంటికి తిరుగుతూ పోస్టర్లను అతికించారు. ఆలూరు అభివృద్ధి వైపు నడుస్తుందని, ప్రజా సమస్యలు తెలుసుకుని, మంచినీటి సమస్యలు, సీసీ రోడ్ల సమస్యలు, పింఛన్ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో క్లస్టర్ దేవేంద్రగౌడ్, మూగి వెంకటేశ్వర్లు, లక్ష్మన్నస్వామి, పాడె ఆంజనేయ, కురువ రామలింగడు, కనగండ్ల గిడ్డయ్య, వై.వెంకటేశ్వర్లు, డీలర్ రంగడు, ఎం.కౌల్లయ్య, పాడ రామాంజనేయులు, గుండన్న, చంటి, ఎం.ప్రభాకర్, ఎం.కౌల్లయ్య, మాల మద్దిలేటి, జక్కల గోవిందు, చిట్యాల లక్ష్మన్నస్వామి, దరిగౌడ్, వై.హరి, టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు పాల్గొన్నారు

పదిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

దేవనకొండ, మార్చి 13, ప్రభాతవార్త; ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు మార్గదర్శకాలు చేశారు. శుక్రవారం ఎఫ్ఆర్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఎఫ్ఆర్ హైస్కూల్ హెచ్ఎం బి.ఉచ్చీరప్ప అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రంగస్వామి, వీరేంద్రనాథ్‌పటేల్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పరీక్షల పట్ల చాలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్షల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. చాలామంది విద్యార్థుల్లో ఎవరో వచ్చి మనకు సాయం చేస్తారని, ఇతర సహకారాలు అందిస్తారని, ఊహల్లో విహరిస్తూ ఉంటారన్నారు. అలాంటి ఊహ కల్పనలు విడనాడి విద్యార్థులు స్వశక్తితో సబుద్ధితో పరీక్షలు రాయడానికి సిద్ధపడాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఇన్విజిలేటర్లు చెప్పే సలహాలు, సూచనలు విద్యార్థులు తప్పనిసరిగా పాటించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వీడియో కెమెరాలు బిగించారని, కాబట్టి విద్యార్థులు ఎటువంటి పరిస్థితుల్లో కాపీలు కొట్టడానికి అవకాశం లేదన్నారు. విద్యార్థులు బాగా చదివి పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ పి.రఘునాథ్, శాంతికుమార్, ఉపాధ్యాయులు గోపాల్, షబానా, శ్రావణి, సువర్ణ, లక్ష్మి, స్రవంతి, రవీంద్రనాథ్‌రెడ్డి, రంగస్వామి, ఎస్ఎండీ బాషా, హేమలత పాల్గొన్నారు.

ఇంటిపన్నులు వసూలు సకాలంలో పూర్తిచేయాలి

పగిద్యాల, మార్చి 13, ప్రభాతవార్త : పగిద్యాల మండలంలోని ఆయా గ్రామ పచాయతీలలో ఇంటిపన్ను సకాలంలో పూర్తిచేయవలసిన బాధ్యత గ్రామ పంచాయితీ కార్యదర్శులపై ఎంతైనా వుందనీ ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ తెలిపారు. శుక్రవారం ఇంటిపన్ను వసూళ్లకార్యక్రమంపై ఎంపిడిఓ కె.ముచ్చుమర్రిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాలమేరకు త్వరితగతిన ఇంటి పన్ను వసూలు చేయకుంటే ఇబ్బందులను ఎదుర్కోవలసిన పరిస్థితిని ఏర్పడుతుందన్నారు. కావున బాధ్యతగా ఇంటిపన్ను వసూలు చేయాలన్నారు. మండలంలోని లక్ష్మాపురం, సంకిరేణిపల్లె, గణపురం గ్రామాలలో ఇంటి పన్నువసూలు బాగా చేస్తున్నారన్నారు. అయితే పి.ముచ్చుమర్రి, పగిద్యాల, ప్రాతకోట గ్రామాలలో ఇంటి పన్ను వసూలు విషయంలో వెనకబడివుందనీ, కావున ఇంటి పన్ను ఈనెల 20తేదీలోపు వసూలు పూర్తిచేయవలసిన బాధ్యత ఎంతైనా వుందనీ ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త ముచ్చుమర్రి పంచాయతీ కార్యదర్శి కాశీం పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యమే మాకు పరమావధి



నందవరం, మార్చి 13, ప్రభాతవార్త: విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్యమే మాకు పరమావధి అని బిజెపి నాయకులు దేశాయ్ గురురాజరావు అన్నారు. శుక్రవారం నందవరం బిజెపి కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి నెల నుండి సూర్య భగవానుని ప్రతాపానికి విద్యార్థులు పాఠశాలల్లో వేడికి నలిగిపోతున్నారన్నారు. ఎండలు తీవ్రతను తట్టుకునే శక్తి పిల్లలకు లేదు. వారి ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యానిదే అని తెలిపారు. ప్రైవేటీ, కార్పొరేట్ పాఠశాలలు అని చెప్పుకునే యాజమాన్యం నిజంగా విద్యార్థుల ఆరోగ్యం గురించి అలోచిసు_న్నాయా అని ప్రశ్నించారు. పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు. చల్లని తరగతి గదులు, వడదెబ్బ నుండి రక్షణ ఇవి కేవలం హకు క్కలు కాదు అవసరాలు అని విద్యాధికారులకు సూచించారు. పిల్లల ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారితే బాధ్యులు ఏవరో చుస్తామని గురురాజు దేశాయ్ పాఠశాల యాజమాన్యాలను హెచ్చరించారు. ఇప్పటికైనా జిల్లా విద్య ఉన్నతాధికారులు పాఠశాలలో నిఘా ఉంచి విద్యార్థులకు ఎండ తీవ్రత నుండి ఎలాంటి అటంకాలు జరగకుండా కాపాడాలన్నారు.

జైన్ ఇరిగేషన్‌ను సందర్శించిన కేజిబివి విద్యార్థులు

పాములపాడు, మార్చి 13, ప్రభాతవార్త: పాములపాడు కేజిబివి విద్యార్థులు జూపాడుబంగ్లా మండలంలోని జైన్ ఇరిగేషన్ పరిశ్రమను శుక్రవారం సందర్శించారు. పాఠశాలల్లో 6వ తరగతి నుండి 9 తరగతి వరకు పాలిటెక్నిక్ లాంటి సాంకేతిక విద్య కోర్సులను ఒకేషనల్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రవేశపెట్టిన సందర్భంగా దీనికి అనుగుణంగా పాఠ్యాంశాలలో ప్రధానంగా మొదటి అధ్యాయంలో వ్యవసాయ అనుబంధ విషయాలపై ప్రత్యేక పాఠ్యాంశాన్ని చేర్చింది. ఈమేరకు వ్యవసాయ అనుబంధ రంగాలపై విద్యార్థులకు బిందు, తుంపర్ల సేద్యంపై అవగాహన కలి ్పంచారు. కార్యక్రమంలో జైన్ ఇరిగేషన్ ఇంచార్జీ మహేష్, సీనియర్ అగ్రనామిస్టు హనుమంతరెడ్డి, శ్రావణ్‌కుమార్, షాబిర్ బాష, పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సరైన ప్రణాళిక ఉంటే పరీక్షలు సులభం



కొత్తపల్లి, మార్చి 13, ప్రభాతవార్త: పదవతరగతి పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులు సరైన ప్రణాళికతో ఉంటే కష్టమైన పరీక్ష కూడ సులభంగా ఎదుర్కోవచ్చని మండల తహశీల్దార్ ఉమారాణి విద్యార్థులకు సూచించారు. ఆమె శుక్రవారం మండల కేంద్రం కొత్తపల్లి కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణబాయి ఆధ్వర్యంలో పది పరీక్షలు రాసే 40 విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థుల పరీక్షలకు ముందు అందోళనకర విషయాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వరాదు. ఎట్టిపరిస్థితిల్లో ఒత్తిడికి గురికారాదు. దీని వల్ల చదివింది మరిచిపోయే అవకాశం ఉంది. పరీక్షలు సులభంగా రాస్తామని సానుకూలభావనతో ముందుకు సాగాలన్నారు. ప్రతిరోజు అన్నిసబ్జెక్టులకు సంబంధించిన పాఠాలను చదువుకుంటూ వెళ్లడం ఉత్తమం. తద్వారా గతంలో చదివిన విషయాలను మళ్లీ ఒకసారి గమనంలోకి తెచ్చుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తే మంచి మార్కులతో విజయం సాధించడం సులభం అవుతుందన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం తహశీల్దార్ ఉమారాణికి పాఠశాల తరుపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

04 page 14_04 page 14.qxd 13-03-2026 PM 11:15 Page 1

తెలుగు సాహిత్యానికి కవయిత్రి మొల్ల సేవలు

మహిళా విద్యకు మొల్లమాంబ జీవితం ప్రేరణగా నిలుస్తుంది : జాయింట్ కలెక్టర్

కర్నూలు, మార్చి 13, ప్రభాతవార్త :

సంస్క ృతంలో రచించబడిన రామాయణాన్ని తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి జాయింట్ కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాల్మీకి రచించిన సంస్క ృత రామాయణాన్ని అందరికీ సులభంగా అర్థమయ్యే విధంగా తెలుగులో రచించిన కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబను స్మరించుకోవడం ఆనందదాయ

కమన్నారు. సుమారు 650 సంవత్సరాల క్రితం, 1414లో జన్మించిన మొల్లమాంబ జయంతిని ఈ రోజు జరుపుకుంటున్నామన్నారు. ఆ కాలంలోనే ఆమె సంస్క ృత భాషను అభ్యసించడం గొప్ప విషయమని తెలిపారు. సంస్క ృతం క్లిష్టమైన భాష అయినప్పటికీ, ఆమె దానిని నేర్చుకుని రామాయణాన్ని తెలుగులోకి అనువదించడం ఆమె ప్రతిభకు నిదర్శనమన్నారు. మొల్లమాంబ విగ్రహం ఏర్పాటు చేయాలని కొంతమంది నాయకులు కోరుతున్నారని, ఈ విషయాన్ని పరిశీలించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్, ఉప్పరి కార్పొరేషన్ డైరెక్టర్ రామగిడ్డయ్య, కుమ్మర/శాలివాహన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పుల్లయ్య, జిల్లా అధ్యక్షులు నాగన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి వెంకటేశ్వర్లు, కుమ్మర/శాలివాహన సంఘం నాయకులు, ఇతర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం ..!

టిడిపి ఇన్చార్జి రాఘవేంద్రర రెడ్డి

పెద్దకడబూరు మార్చి 13 ప్రభాతవార్త :

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేందర్ రెడ్డి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి బిజెపి ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి లు అన్నారు శుక్రవారం మండల కేంద్రమైన పెద్ద కడమూరులో పిఎం కిషన్ అన్నదాత సుఖీ భవ కింద మూడో విడత సంబంధించిన చెక్కులను రైతులకు అందజేశారు ఏపో సుచరిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావే శానికి నాలుగు మండలాల కూటమి నాయకులు వ్యవసాయ అధికారులు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందిస్తున్నామని అలాగే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కుతుందన్నారు సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏటా క్రమం తప్పకుండా రైతులకు పెట్టుబడి సహాయం అందించడం జరుగుతుందన్నారు రైతులు బాగుంటే దేశం బాగుంటుందని సీఎం చంద్రబాబు నాయుడు పీఎం నరేంద్ర మోడీ గ్రహించి అన్నదాతలకు పెద్దపీట వేస్తున్నారు అన్నారు పెద్దకడబూరు కోసిగి మంత్రాలయం కౌతాళం నాలుగు మండలాలకు దాదాపు 23 కోట్ల చెక్కులను రైతులకు అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మహిళ నేత నరవ శశిరేఖ బసలదొడ్డి ఈరన్న బాబురావు

దేవేంద్రప్ప రామిరెడ్డి టిప్పు సుల్తాన్ సురేష్ నాయుడు కోసిగి ఏపో వరప్రసాద్ సొసైటీ చైర్మన్లు మీసేవ ఆంజనేయులు కందనాతి నరసప్ప వీరేష్ గౌడ్ మల్లికార్జున వివిధ గ్రామాల టిడిపి ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు

రైతులకు.. సరైన సలహాలు ఇవ్వాలి

నంద్యాల, మార్చి 13,ప్రభాతవార్తప్రతినిధి

దేశానికి ,రాష్ట్రానిక రైతులు వెన్నముఖలాంటి వారు పండించే పంటలపై వ్యవసాయ అదికారులు సరైన సమయంలో మంచి సలహాలు నాణ్యమైన క్రిమిసంహారిక మందుల గురించి సూచను ఇవ్వాలని రాష్ట్ర న్యాయ, ముస్లింమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ ,కలెక్టఉ రాజకుమారిలు సూచించారు. అన్నదా తసుఖీభవ మూడవ విడత పంపిణీలో భాగంగా శుక్రవారము మంత్రి ఫరూక్, కలెక్టరు రాజకుమారిలు మండల పరిదిలోని బిల్లలాపురముగ్రామంలో పాల్గొన్ని రైతులకు చెక్కులను అందించారు. జిల్లాలో అన్నదాత సుకీభవ కింద అలాగే పియం కిసాన్ మూడవ విడత ద్వారా 206052మందికి రైతులకు రూ 119.91కోట్లు అలాగే పియం కిసాన్ ద్వారా ఇప్పటి వరకు రూ 400.2కోట్లు లబ్ది చేకూరిందన్నారు. ఈసందర్భముగా మంత్రి ఫరూక్ మొదటి సారిగా వరి పంట పొలాల వెంట నడుస్తూ వరి పొలాలను పరిశీలించారు. అనంతరము వ్యవసాయ అదికారులు ఏర్పాటు చేసిన క్రిమిసంహారిక మందులను పరిశీలించారు. అనంతరము వ్యవసాయ అదికారులను ఉద్దేశించిమంత్రి మాట్లాడుతూ రైతులకు విత్తనాలు నాటే సమయంలో అదికారులు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు,.క్రిమిసంహారిక మందులు గురించిచైతన్య పరచిపంటు అదికముగా పండించడానిక సహకరించాలని చెప్పారు.

గందరగోళం మధ్య ముగిసిన మున్సిపల్ సమావేశం

డోన్ మార్చి 13 ప్రభాతవార్త :

చిట్టి చివరి రోజైనా మున్సిపల్ సమావేశం శుక్రవారం గందరగోళం మధ్య కమిషనర్ చైర్మన్ కౌన్సిలర్ల మధ్య వాదోపాదలతో సమావేశం ముగిసింది మున్సిపల్ సమావేశానికి ఎప్పుడు రాణి పోలీసులను మున్సిపల్ కమిషనర్ పిలవడం దారుణమని టిడిపి కౌన్సిలర్ వైస్ చైర్మన్ కోటికే హరికిషన్ కమిషనర్ పై వాదన దిగార్ఖ ఎప్పుడు లేని విధానాన్ని మీరు ఇలా చేయడం సిగ్గుచేటు అన్నారు నాకు ప్రాణహాని ఉందని పోలీసులను పిలిపించుకున్నారని కమిషనర్ చెప్పడం చాలా దారుణమని చైర్మన్ సప్త శైల రాజేష్ కమిషనర్ పై మండిపడ్డాడు ఏ విషయమైనా తనకు సమాచారం ఇచ్చి ఆ పని చేయాలని అలా కాకుండా మీరే నిర్ణయం తీసుకుంటే ఎలా అని కమిషనర్ పై చిటాట్లు పెట్టారు ప్రతి కౌన్సిలర్ కమిషనర్ పై దుమ్మెత్తి పోశారు వారి మాటలను లెక్కచేయకుండా సమావేశాన్ని ప్రశాంతంగా ముగించేశారు చిట్టి చివరి కౌన్సిల్ సమావేశం కాబట్టి గందరగోళం మధ్యనే ప్రశాంతంగా ముగిసింది ముగిసిన అనంతరం కౌన్సిలర్లతో కమిషనర్ ఇందులో పాల్గొని అందర్నీ ఆశ్చర్యపరిచారు

అమ్మవారి ఆలయంలో అద్భుతం..

– శ్రీ వాసవిమాత తిలకం తాకిన రవి కిరణాలు..

– చుట్టూ అమ్మవారి నిర్మాణం ఉన్నా నేరుగా సూర్యకిరణాలు తాకుతున్న వైనం..



కోసిగి, మార్చి 13, ప్రభాతవార్త :

వాసవిమాత అమ్మవారి ఆలయంలో అద్భుతం జరిగింది..అమ్మవారి నుదుట తిలకానికి రవి కిరణాలు అభిషేకం చేసాయి..ఆర్యవైశ్య కుల బాంధవుల ఆరాధ్య దైవమైన శ్రీ వాసవి కన్యక పరమేశ్వరీ దేవి ఆలయంలో ఉదయం ఉదయించే సూర్య కిరణాలునేరుగా అమ్మవారి తిలకను తాకాయి..పాల్గుణ మాసం నవమి రోజు మొట్టమొదటి సారిగా అమ్మవారి ముఖంపై వక్ర తోరణం ఆకారంలోని అమ్మవారి తిలకం వరకు రవి కిరణాలు పడడంతో చూసిన భక్తులు సంభ్రమాశ్చర్యాలు వ్యక్తం చేసి తమభక్తిని చాటుకున్నారు..మండల కేంద్రమైన కోసిగిలోని సిద్దప్ప పాలెం ఊరువాకిలి సమీపంలో నూతనంగా నిర్మించిన వాసవిమాత దేవాలయంలో ఈ విచిత్రం జరుగుతుండడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. కాగా ఆర్యవైశ్యకులబాంధవుల సహకారంతో గత ఏడాది ఫిబ్రవరి 7వ తేదిన మాఘశుద్ద దశమి నాడు నూతనంగా శ్రీ వాసవి కన్యక పరమేశ్వరీ ఆలయం నిర్మాణంచేపట్టి ప్రారంభోత్సవం చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.. ప్రతిరోజు సూర్య కిరణాలు ఉదయం మొదటగా ఆలయంకు18 అడుగుల దూరంలో ఉన్న తలుపులు వరకు మాత్రమే పడేవని కమిటీ సభ్యులు తెలిపారు..కానీ గత మూడు రోజులుగాఉదయం గం: 6.40 నుంచి 6.50 గంటల వరకు అంటే సుమారు పది నిమిషాలు పాటు సూర్య కిరణాలు ఆలయంలోని గర్భగుడి వరకు ప్రవేశించాయి. మొన్నటి దినం అనగా మంగళవారం ఉదయం అమ్మవారి పాదాల వరకు, బుధవారం ఉదయం అమ్మవారి నాభి వరకు, గురువారం రోజున అమ్మవారి తిలకం రవి కిరణాలు ప్రవేశించి భక్తులను అలరించాయని తెలిపారు.. అమ్మవారి తిలకం వరకు పడడంతో కులబాంధవ్యులు అందరికి శుభపరిణామమని సంతోషం వ్యక్తం చేసి అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు..

గిరిజనుల అభివృద్ధికి అధికారులు తోడ్పడాలి

: తప్పుడు ఎస్టి సర్టిఫికేట్లపై సమగ్ర విచారణ

: గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు

కర్నూలు, మార్చి 13, ప్రభాతవార్త :

జిల్లాలో గిరిజనుల హక్కుల పరిరక్షణతో పాటు వారి అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు పి.వెంకటప్ప సూచించారు. శుక్రవారం కర్నూలు స్టేట్ గెస్ట్ హౌస్‌లో జిల్లా మరియు డివిజన్ స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, సౌకర్యాలు వారికి పూర్తిస్థాయిలో చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాల అమలును పర్యవేక్షించే బాధ్యతను తనకు అప్పగించిన నేపథ్యంలో అధికారులు గిరిజనుల అభ్యున్నతికి కృషి చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో కొంతమంది వ్యక్తులు తప్పుడు ఎస్టీ సర్టిఫికేట్లు పొందుతున్నారనే సమాచారం అందుతున్నందున సంబంధిత శాఖలు సమన్వయంతో సమగ్ర విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కర్నూలు రైతు బజార్లలో ఎస్టీ వర్గాలకు కూడా వ్యాపారం చేసుకునే అవకాశాలు కల్పించాలని ఎస్టేట్ అధికారులను కోరారు. అటవీ ప్రాంతాలు, ముఖ్యంగా రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఆ ప్రాంతాల్లో రోడ్లు, విద్యుత్ హైటెన్షన్ లైన్లు వంటి అభివృద్ధి పనులు చేపట్టేటప్పుడు చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ స్థానిక గిరిజనులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఓటీఆర్ఐ పరిధిలోని పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించేలా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సుమారు రూ.72 లక్షలను కలెక్టివ్ ఫండ్‌గా సమీకరించి విద్యార్థుల అభివృద్ధికి వినియోగిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఎస్టీ వర్గాలకు ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుని ఎవరూ ఇల్లు లేకుండా ఉండకూడదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ

ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీపై అందిస్తున్న పథకాల వివరాలను తెలియజేశారు. సీడ్ క్యాంప్ కార్యక్రమం ద్వారా 20 మంది అభ్యర్థులను ఎంపిక చేసి వారికి సుమారు రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా భూమి, గృహ స్థలాలకు సంబంధించిన అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో సివిల్ హక్కుల దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో కర్నూలు ఆర్డీఓ సందీప్, జెడ్పీ సీఈఓ నాసర రెడ్డి, ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ దీప్తి, పశుసంవర్ధక శాఖ ఏడి హేమంత్ కుమార్, ఐసీడీఎస్ పీడీ విజయ, డీటీసీ శాంత కుమారి, డీటిడబ్ల్యూఓ సురేష్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎం సహాయ నిధి...

– నియోజకవర్గ ప్రజలకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

మంత్రాలయం, మార్చి 13, ప్రభాతవార్త;

పేదలకు వరం సీఎం సహాయ నిధి అని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మాధవరం టీడీపీ కార్యాలయంలో పేదల సంక్షేమం కోసం సీఎం సహాయనిధి చెక్కులకు అర్హులైన నాలుగు మండలాల లబ్ధిదారులకు రూ.28,76,658 చెక్కులను

అందించారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్‌లో ఉన్న పేదల సంక్షేమం ప్రథమ ధ్యేయంగా రాజీ లేకుండా పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలిపారు. పేదలు అనారోగ్యం పాలైనప్పుడు లక్షలాది రూపాయలను ఖర్చు చేసుకునే పరిస్థితి లేకుండా వారికి కష్టసమయంలో ఆదుకోవడానికి చంద్రన్న ఒక వరంలా భావించి వారి కుటుంబాన్ని ఆదుకునే మహోత్తరమైన కార్యక్రమం సీఎం సహాయనిధి అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు తెలియజేస్తూ మీకు అండగా నిలుస్తున్న సీఎం చంద్రబాబునాయుడిని మనమందరం భవిష్యత్‌లో ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీపీ చైర్మన్ టిప్పుసుల్తాన్, మార్కెట్‌యార్డు చైర్మన్ నర్సా రెడ్డి, మాలపల్లి లక్ష్మయ్య, వెంకటేష్, సొట్టయ్య, బసప్పనాయుడు, వీరేష్, సురేష్, పూజారి, గొట్టయ్య, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు కవయిత్రి మొల్ల మాంబ జయంతి



డోన్ మార్చి 13 ప్రభాతవార్త :

డోన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతిని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ ఎస్ ప్రసాద్ గౌడ్ శాలివాహన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మొల్లమాంబ జయంతి వేడుకలను జరపకోవడం సంతోషకరం అనంతరం శాలివాహన సంఘం నాయకులు మహా కవిత్రి మొల్ల పదహారవ శతాబ్దానికి చెందిన తెలుగు కవయిత్రి కుమ్మరి కులంలో జన్మించి మొల్ల తెలుగులో ప్రసిద్ధమైన రామాయణాన్ని రచించి జీవితకాల గురించి పరిశోధకులలో భిన్న అభిప్రాయాలు ఉన్నాయి జన సమన్యంలో తెనాలి రామలింగడు గూర్చిన కథలు ఆమె శ్రీకృష్ణదేవరాయలు కాలానికి చెందినదని తెలుపుతున్నాయి ఆజన్మ బ్రహ్మచారి నైనా మొల్ల జీవితకాలం క్రీస్తుశకం 15 25 ప్రాంతంగా చరిత్రకారులు నిర్వహించారు ఆమె తండ్రి కేసర శెట్టి కడప జిల్లా గోపవరం గ్రామం ఆమె స్వస్థలం కడప పట్టణానికి 56 కిలోమీటర్ దూరంలో ఉన్నది మొల్ల గోపవరం ప్రాంతానికి చెందినట్లుగా తాను రచించిన రామాయణంలో పేర్కొనట్లు తెలిసింది. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు ఓబులేసు ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు కుమ్మరి రాజు గురుమూర్తి బొంకూరు రవికుమార్ ఆంజనేయులు జయరాముడు లక్ష్మీదేవి బాలరాజు విజయ్ తదితరులు పాల్గొన్నారు

వేసవికాలంలో దాహార్తి తీర్చడం హర్షించదగ్గ విషయం : అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్

ఆత్మకూరు మార్చి 13 ప్రభాతవార్త :

పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయం ముందు పాత బస్టాండ్ సమీపంలో నూతన చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మకూరు అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పావో చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 199091 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. మొదటిరోజు చలివేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా చల్లని మజ్జిగ ను

ప్రజలకు పంపిణీ చేశారు. వేసవి తీవ్రత దృశ్య ఉపసమనార్థం పట్టణ పూర్వ విద్యార్థులు చలివేంద్రం ఏర్పాటు చేయటానికి పలువురు ప్రజల నుండి ప్రశంసలు వినిపించారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు డిప్యూటీ రేంజ్ అధికారి తహిర్ అటవీ శాఖ సిబ్బంది పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న పలు ప్రముఖులను పరామర్శించిన ఎమ్మెల్యే బుడ్డా.

ఆత్మకూరు మార్చి 13 ప్రభాతవార్త :

అనారోగ్యంతో బాధపడుతూ ఇప్పుడిప్పుడే కోరుకుంటున్న టిడిపి పార్టీ సీనియర్ నాయకులు ఆత్మకూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సోంపల్లి తిరుపమయ్యతోపాటు బిజెపి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు సభ్యురాలు మోమిన్ తల్లి ఆత్మకూరు మాజీ సర్పంచ్ మోబిన్ అక్తార్ బి ల నివాసాలలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పరామర్శించారు. శుక్రవారం మండల పరిధిలోని

ఇందిరేశ్వరం గ్రామంలో నియర్ మార్కెట్ యార్డు చైర్మన్ పరామర్శించారు. అనంతరం ఆత్మకూరు పట్టణంలో మాజీ సర్పంచ్ మోమిన్ అక్తర్ బి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యాలతో బాధపడుతున్న కుటుంబాలకు నేనున్నానంటూ భరోసా కల్పించారు. వీరి వెంట టిడిపి సీనియర్ నాయకులు దగ్గుపాటి శ్రీనివాసులు, రామచంద్రారెడ్డి, ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తాం

ప్యాపిలి మార్చి13ప్రభాతవార్త:

రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. మండల కార్యాలయంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మూడో విడతగా రైతులకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల ద్వారా నియోజకవర్గ రైతులు రూ.20.17 కోట్లను లబ్ధి పొందాలని వివరించారు. డోన్, ప్యాపిలి,

బేతంచెర్ల మండలాల్లో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 35,011 మంది రైతులకు రూ.14.01 కోట్లు, పీఎం కిసాన్ పథకం ద్వారా 30,848 మంది రైతులకు రూ.6.16 కోట్లు అందుతాయని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఏటా 20వేల రూపాయలను అందించాలనే లక్ష్యంతో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ ఏడాది చివరి విడతగా రైతుల ఖాతాల్లో రూ.6,000లను జమ చేయడం జరుగుతుందని వెల్లడించారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.8985.41 కోట్లను విడుదల చేస్తోందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కింద రూ.6560.18 కోట్లు, కేంద్ర ప్రభుత్వం వాటా రూ.2425.23 కోట్లుగా ఉన్నాయని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు...

అత్మవిశ్వాసమే విజయానికి మూలం : కలెక్టరు

నంద్యాల, మార్చి 13,ప్రభాతవార్తప్రతినిది :

మార్చి 16 నుండి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు సమయపాలనే విజయానికి మూలమని జిల్లా కలెక్టరు రాజకుమారి అన్నారు. సోమవారము నుండి పరీక్షలు వ్రాస్తున్నవారికి కలెక్టరు శుబాకాంక్షలు చెప్పారు. ఈసంద ర్భముగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లా సుమారు 25035 మంది విద్యార్థులకు శుబాకాంక్షలు చెబుతునే విదద్య మనిషిని ఎక్కడైనా గౌరవనీయుడిగా నిలబెడుతుందని చెప్పారు. పరీక్షలు విద్యార్థుల భవిషత్తుకు తొలిమెట్టుఅన్నారు. పరీక్షల ముందు మరియు పరీక్షల మద్య ఉన్న సమయాన్ని సమర్థవంతముగా వినియోగించుకుని పాఠాలను పునశ్చరణ చేసుకోవాలని కలెక్టరు సూచించారు. జిల్లాలోని విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాదించితమ తల్లిదండ్రులు ఉపాద్యాయులకు అనందాన్నిఇ కలిగించడముతో పాటు నంద్యాల జిల్లాకు మంచి పేరును తీసుకునిరావాలని కలెక్టరు రాజకుమారి ఆకాంక్షించారు. విద్యార్థులందరూ విజయం సాదించాలని శుబాకాంక్షలు చెప్పారు.

మొక్కలు నాటడం వలన మంచి వాతావరణ ఏర్పడుతుంది

పత్తికొండ,మార్చి 13,ప్రభాతవార్త:

మొక్కలు నాటడం వలన మంచి వాతావరణం ఏర్పడుతుందని దీంతో అందరూ ఆరోగ్యంగా ఉండవచ్చని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్తానిక చెత్త సంపద కేంద్రం వద్ద డిప్యూటి ఎంపిడివో నరసింహుడు ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు,మామిడి, సపోటా,కొబ్బరి చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతుజలఅ జీవన్ మిషన్ ప్రాంతం నుండి పట్టణానికి నీటి సరఫరా పంప్ మ!స్ ఉందని అందువల్లనే ఈ ప్రాంతంలో పండ్ల తోట మొక్కలను నాటడం వలన ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. పత్తికొండ డివిజన్ పరిదిలో పొడి చెత్త తడి చెత్త సంపద కేంద్రం వద్ద డివిజన్‌కు సంభంధించిన అధికారులు ఆ ప్రాంత అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ స్టేట్ డైరెక్టర్ వెంకటపతి, కురవ కార్పోరేషన్ డైరెక్టర్ హోటల్ శ్రీనువాసులు, తెలుగు యువత రాష్ట్ర అదికార ప్రతినిది బత్తిని లోక్‌నాథ్, మాజీ సర్పంచ్ తిప్పన్న, సుదాకర్, తిమ్మరాజు, కొమ్ము దీపిక తదితరులు పాల్గొన్నారు

కన్నడీగులపై తెలుగువారి ఔదార్యం

నందికొట్కూరు,మార్చి 13,ప్రభాతవార్త:

శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామిని దర్శించుకునేందుకు కర్ణాటక రాష్ట్రం నుండి భారీ సంఖ్యలో ఎంతో దూరం నుండి పాద యాత్రగా వెళుతున్న కన్నడీగులకు (భక్తులు) అడుగు అడుగున అన్నదానాలు, ఆల్పాహారం ఏర్పాట్లు చేస్తు తెలుగువారు తమ ఔదార్యాన్ని చాటుకుంటున్నారు. శుక్రవారం పట్టణంలో టిటిడి కళ్యాణ మండపం సమీపంలో జవ్వాజి ఆంజనేయగౌడ్ స్మారక ధర్మ సంస్థ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని రూరల్ సి.ఐ.టి.నుబ్రమణ్యం ప్రారంబించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం హర్షణీయమని, అన్ని దానాల కన్న అన్నదానం చాల గొప్పదని ఆయన నిర్వాహకులకు అభినంధనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఇ వీరకుమార్‌గౌడు, జెఇ రాజవేఖర్‌గౌడ్, జెఇ రవిగౌడ్, కిషోర్‌గౌడ , విజయ్‌గౌడు, శేఖర్‌గౌడు, కరుణాకర్‌గౌడు, తదితరులు పాల్గొన్నారు

సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే..

: అసత్య ప్రచారాలు, అవమానకర పోస్టులు చట్ట విరుద్ధం

: తప్పుడు వార్తలు, ద్వేషపూరిత వ్యాఖ్యలపై కేసులు నమోదు

కర్నూలు, మార్చి 13, ప్రభాతవార్త :

సోషల్ మీడియా వేదికల్లో ప్రముఖులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, అసత్య ప్రచారాలు చేయడం లేదా వ్యక్తుల గౌరవానికి భంగం కలిగించే పోస్టులు చేయడం చట్ట విరుద్ధమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో తప్పుడు వార్తలు, ద్వేషపూరిత వ్యాఖ్యలు లేదా అసభ్యకర పోస్టులు చేసినట్లయితే వాటిని గుర్తించి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. సోషల్ మీడియా వినియోగంలో ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనుమానాస్పద లేదా అనుచిత పోస్టులు గమనించిన వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ విభాగానికి సమాచారం ఇవ్వాలని కోరారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించి సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.